ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి


7

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు

జిల్లా వార్తలు

బుధవారం 30 అక్టోబరు 2024



దొరికావా తండ్రీ!



'నాయనా ఎక్కడికిపోయావ్.. నిన్ను తీసుకెళ్లడానికి వాళ్లకు చేతులెలా వచ్చాయిరా. దక్కుతావో లేదనని ఈ కన్నపేగు తల్లడిల్లి పోయిందిరా! మా వేదనను విన్న ఆ దేవుడే పోలీసుల రూపంలో వచ్చాడు. మా బిడ్డను మాకు దక్కేలా చేశాడు' అంటూ తల్లి దండ్రుల ఆనందంతో ఉబ్బితబ్బిబ్బ య్యారు. కావలిలో సోమవారం అపహరణకు గురైన 15నెలల చిన్నారిని పోలీసులు ఆధునిక సాంకేతికత ఆధారంగా గుర్తించారు. నిందితురాలిని పట్టుకోవడమేగాక మంగళవారం రాత్రి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.

8



ఇష్టంగా తినేలా..!

- మధ్యాహ్న భోజనంపై అధికారుల కసరత్తు
- మెనూలో మార్పులపై అభిప్రాయాల సేకరణ

విద్యార్థులు బడి మానకుండా, ఎవరూ ఆకలితో బాధ పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం మధ్నాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తోంది. అయితే ఈ పథకంలో కొంతమంది మాత్రమే భోజనం చేస్తుండగా మరి కొంతమంది అయిష్టంతో వదిలేస్తున్నారు. ఇంకొంతమంది ఇళ్ల నుంచే తెచ్చుకుని తింటున్నారు. బియ్యం బాగా లేకపోవడం, కూరల్లో రుచి లోపించడం, మెనూలో అందించే పదార్థాలపై పిల్లలకు ఆసక్తి లేకపో వడం తదితర అంశాలే ఇందుకు కారణమనే అభిప్రాయాలు కొంతకా లంగా వ్యక్తమవుతున్నాయి. బడి భోజనంలో లోపాలు సరిదిద్దాలని గత వైసీపీ హయాంలో ఎన్నో సమీక్షల్లో ప్రస్తావించినా, నాటి పాలకు లు పెడచెవిన పెట్టారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించి సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది.

8

మున్సిపల్ టీచర్లకు పదోన్నతులు

- జిల్లాలో ప్రక్రియ ప్రారంభం
- సీనియారిటీ జాబితా విడుదల
- 6న హెచ్ఎంలకు, 8న ఎస్ఏలలకు..

నెల్లూరు (విద్య), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ యాజ మాన్యాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతుల ప్రక్రియ జిల్లా లో ప్రారంభమైంది. టీచర్ల నియామకాలు, పదోన్నతులు గతంలో ముని సిపల్ అధికారులే నిర్వహిస్తుండగా ప్రస్తుతం వీరి సర్వీసులన్నీ పాఠ శాల విద్య పరిధిలోకి తీసుకురావడంతో విద్యాశాఖ సమక్షంలో పదో న్నతుల బదిలీలు జరగనున్నాయి. ప్రభుత్వ, జడ్పీ యాజమాన్య టీచ ర్లతో సమానంగా మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసి స్టెంట్లకు హెచ్ఎంలుగా, ఎస్జీటీలుగా పనిచేస్తున్న టీచర్లకు ఎస్ఏలు గా పదోన్నతులు కల్పిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ (సోమవారం) సీనియారిటీ జాబితా విడుదల చేయగా, నవంబరు 1వతేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. 4వ తేదీన తుది సీనియా రిటీ జాబితా ప్రకటిస్తారు. హెచ్ఎంల పదోన్నతులు మాత్రం 6వ తేదీన ఆర్జేడీ నిర్వహిస్తుండగా ఎస్ఏల పదోన్నతుల మాత్రం డీఈఓ పర్యవేక్షణలో 8వతేదీ జరగనున్నాయి.

630 మంది టీచర్లు

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నెల్లూరులో 68, గూడూరులో 18, కావ లిలో 21 కలిపి 107 మున్సిపల్ పాఠశాలలు ఉండగా 630 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రకటించిన మెగా డీఎస్సీ-2024 రిక్రూట్మెంట్లో మునిసిపల్ పాఠశాలల చెందిన టీచర్ పోస్టుల్లో ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ కేడర్ల నుంచి దాదాపు 53 వేకెన్సీలను చేర్చారు. డీఎస్సీలో చేర్చిన వాటిలో 2025 మే నెలాఖరు వరకు ఏర్పడే వ్యాకెన్సీలను కూడా చేర్చడంతో ప్రస్తుతం మిగిలిన ఖాళీలకు మాత్రమే పదోన్నతులు వచ్చే అవకాశం ఉంది. దీనిపై విద్యాశాఖ మరో రెండురోజుల్లో స్పష్టత ఇవ్వనుంది. ప్రస్తుతం పనిచేస్తున్న ఎస్జీటీల నుంచి తగిన అర్హతలు కలిగిన వారికి ఆయా సబ్జెక్టులలో అందుబాటుల్లో ఉన్న ఖాళీల మేరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు కల్పించనున్నారు. అయితే మొత్తం మీద పద్నోతుల సంఖ్య తక్కువగానే ఉండడంతో దీనిపై కసరత్తు ప్రారంభించామని మరో రెండు, మూడు రోజుల్లో స్పష్టత ఇస్తామని అధికారులు తెలిపారు.



సిలికా గనులు పరిశీలిస్తున్న అధికారుల ప్రత్యేక బృందం

గనులు మింగిన

ఘనులెందరు!?

- సిలికా, క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలపై తనిఖీలు
- జిల్లాకు చేరుకున్న నాలుగు ప్రత్యేక బృందాలు

నెల్లూరు (వెంకటేశ్వరపురం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సిలికా, క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలపై విచారణకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. నెల్లూరు, కడప, ప్రకాశం, చిత్తూరు జిల్లాలకు చెం దిన మైనింగ్ శాఖ అధికారుల సారథ్యంలోని నాలుగు ప్రత్యేక బృందాలు జిల్లాకు చేరుకున్నాయి. జిల్లా మైనింగ్ డీడీ చంద్రశేఖర్, గూడూరు మైనిం గ్ ఏడీ శ్రీనివాసుల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు మంగళవారం తని ఖీలను ప్రారంభించాయి. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా మైనింగ్ గనుల్లో తవ్వకాలను నిలిపేశారు. వైసీపీ ప్రభు త్వంలో జరిగిన అక్రమ మైనింగ్ దోపిడీని నిగ్గు తేల్చిన తర్వాతే గనులకు అనుమతులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక బృందాలు జిల్లాకు రావడం ప్రాధాన్యత సంతరించుకొన్నది. ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలో దాదాపు 180 క్వార్ట్జ్ లీజులు ఉండగా 30 మంది, సిలికా లీజులు 80 ఉండగా వాటిలో 16 మంది వైసీపీ ప్రభు త్వంలో భారీగా అక్రమ మైనింగ్ చేశారు. వీరందరిపై ఇప్పటికే మైనింగ్ శాఖ భారీగా జరిమానా విధించింది. అయితే, కొంతమంది కోర్టుకు వెళ్లడం తో అలాంటి వారికి ఇకపై లీజు ఇవ్వకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చింది. మిగతా లీజులను ఈ బృందాలు తనిఖీలు చేసి అనుమతులకు మించి తవ్వకాలు జరిపి ఉంటే ఏ మేరకు జరిమానా వేయవచ్చు అన్నదానిపై నివేదికలను రాష్ట్ర ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. తదనంతరమే లీజులకు అనుమతులు ఇవ్వనున్నారు.

నిబంధనలపైనే దృష్టి

జిల్లాలోని గనులను పరిశీలిస్తున్న ప్రత్యేక బృందాలు ప్రధానంగా నిబం ధనలపై దృష్టి సారిస్తున్నాయి. ప్రతి మైనింగ్ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవడంతోపాటు జియో ట్రాకింగ్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. వీటితోపాటు లీజు స్థలం హద్దులను నిర్ణయించి మార్కింగ్ చేయిస్తున్నారు. ఇలా ప్రతి మైనింగ్ లీజుదారుడు ఇకపై అక్రమ మైనింగ్ చేసేందుకు వీలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకొంటున్నారు

> ఏమండీ షాపు ఏర్పాటుకు మీకు స్థలం అక్కడ కేటాయించాం కదా!. మరి ఇక్కడ పెట్టారేంటి!?
>
> - బాణసంచా దుకాణదారుడితో ఓ పోలీసు
>
> ఎక్కడ పెడితే ఏముందిలే సార్. మీ కండీషన్స్ అన్నీ ఫాలో అవుతున్నాము. ఫైర్ మిషన్లు, ఇసుక, వాటర్ ఇలా అన్నీ షాపు దగ్గర ఉన్నాయి. ఏమైనా ఉంటే మా నాయ కులతో మాట్లాడు కోండి.
>
> - పోలీసుకు దుకాణదారుడి సమాధానం.



బాణ సంచా దుకాణ దారులను ప్రశ్నిస్తున్న ఇన్స్పెక్టర్

నిబంధనలు ఏవయ్యా..

మా నాయకుడితో మాట్లాడుకోండి!

- ఓ ఇన్స్పెక్టర్కు వ్యాపారి దిమ్మతిరిగే సమాధానం
- ఇష్టానుసారం వెలుస్తున్న బాణసంచా దుకాణాలు

ఇదండీ వరస. నెల్లూరులో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తున్న వ్యాపారులు నిబంధనలకు నీళ్లొదులుతున్నారు. అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఇష్టానుసారంగా జనం రద్దీ ఎక్కడ ఉంటే అక్కడ దుకాణాలు ఏర్పాటు చేసేశారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ఆంధ్రజ్యోతి జిల్లా సంచికలో మంగళవారం కథనం ప్రచురితమైనా ఇటు అధికారులు, అటు వ్యాపార వర్గాల్లో చనలం లేదు. బాలాజీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని చిల్డ్రన్స్పార్కు పక్కనే కార్పొరేషన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాన్ని బాలాజీనగర్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణం ఎందుకు ఏర్పాటు చేశావని వ్యాపా రుడిని నిలదీశారు. దీంతో ఆయన 'ఏమైనా ఉంటే మా నాయకులతో మాట్లాడుకోండి సార్.' అని సమాధానం ఇవ్వడంతో సీఐ ఖంగుతిన్నాడు. ఈ విషయ మై ఇన్స్పెక్టర్ను వివరణ కోరగా ఈ ఉన్న తాధికారుల దృష్టికి తీసుకు వెళతామని తెలిపారు.

- నెల్లూరు (క్రైం, ఆంధ్రజ్యోతి)

కాసులే కాదు.. టపాసులూ గిఫ్ట్!

కావలి (ఆంధ్రజ్యోతి) : కావలి పట్టణంలో బాణసంచా దుకాణాల ఏర్పాటు కోసం వ్యాపారులు బంపర్ ఆఫర్ ప్రకటించారు. అనుమతుల కోసం కాసులు ఇవ్వడమేకాదు.. వారికి ప్రత్యేక బాణసంచా గిఫ్ట్ ప్యాక్లు ఇస్తున్నారు. అదేస్థాయిలో అధికారులు కూడా వ్యాపారుల ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఈ ఖర్చులన్నీ తడిసి మోపెడు కావడంతో వ్యాపారులు ఆ భారాన్ని వినియోగ దారులపై మోపుతున్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో 28 సంచార దుకాణాలకు అధికారులు అనుమతులు ఇచ్చారు. వాటిలో 24 రెన్యువల్ కాగా 4 దుకాణాలు కొత్తగా లైసెన్స్ పొందారు. దుకాణాల



లైసెన్స్ రెన్యువల్ చేసుకుని ఏర్పాటు చేసుకోవాలంటే నిర్వాహకులు ఫైర్, పోలీస్, రెవెన్యూ, కమర్షియల్ టాక్స్ మున్సిపాలిటీ, కార్మిక శాఖల అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. దుకాణదారులంతా సిండికేట్ అయి ఒకరి ద్వారా అన్ని శాఖల అనుమతులు పొందేందుకు ఎవరి వాటా వారికి చెల్లిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కమర్షియల్ టాక్స్, మున్సిపాలిటీలకు అధికారికంగా చలానాలు చెల్లిస్తుండటంతో వారికి పెద్దగా మామూళ్లు ఇవ్వకుండా గిఫ్ట్ప్యాక్లతో సరిపెట్టుకుంటారని వ్యాపారులు చర్చించుకుంటున్నారు. అయితే ఫైర్, పోలీస్, రెవెన్యూ శాఖలకు కలిపి ఒక్కో దుకాణానికి రూ.40వేలు పైచిలుకు వసూలు చేసినట్లు సమాచారం. దాని ప్రకారం మొత్తం 28 దుకాణాలు కేవలం మూడు రోజుల అనుమ తులకు ఆ మూడు శాఖలకు సుమారు రూ.11 లక్షలు వసూలు చేసి చెల్లించినట్లు తెలుస్తోంది.



అధర్మ నిర్మూలనే

నరక చతుర్దశి


- రేపు దీపావళి

నెల్లూరు (సాంస్కృతికం) అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ధర్మాన్ని పాటించని వారందరూ నరకాసురులే. అటువంటి వారి నుంచి ప్రజలకు రక్షణ కల్పించడమే నరక చతుర్దశి ఉద్దేశం. ద్వాపర యుగం లో నరకాసురుని వేధింపులు తాళలేని జీవరాసులన్నీ శ్రీకృష్ణుడికి విన్నవించు కుంటాయి. దీంతో నరకాసురుడిపైకి యుద్ధానికి శ్రీకృష్ణుడు, సత్యభామ వెళతారు. యుద్ధంలో శ్రీకృష్ణుడు మూర్ఛచెందడంతో ఆగ్రహావేశంతో సత్యభామ నరకాసురుడిని

- మిగతా 8లో..



నెల్లూరులో మట్టి ప్రమిదలు కొనుగోలు చేస్తున్న మహిళలు





వివిధ ఆకృతుల్లో మట్టి ప్రమిదలు

సంప్రదాయం ఉట్టిపడేలా ఫ్యాన్సీ దీపాలు

వెలుగు దివ్వెలు

దీపావళి.. చెడుపై విజయానికి చిహ్నం. ప్రతి ఇంటా వెలుగులు నింపే ఈ పండుగను చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. దీపాలతో గృహాలను అలంకరించుకొని ఆనందానికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఒకప్పుడు మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించేవారు. అయితే కాలగమనంలో మట్టిప్రమిదల స్థానంలో కొవ్వొత్తులు వెలిశాయి. రోజులు మారే కొద్దీ తిరిగి సంప్రదాయంగా మట్టితో తయారు చేసిన ప్రమిదలకు గిరాకీ పెరిగింది. వివిధ రకాల ఆకృతులలో మార్కెట్‌లో ఇవి లభ్యమవుతున్నాయి. వీటి ధరలు డజను రూ.50 నుంచి రూ.100 వరకు ఉన్నాయి. సుమారు 20 రకాల మట్టి, ఫ్యాన్సీదీపాలు ఈ ఏడాది మార్కెట్‌లో అబ్బురపరుస్తున్నాయి. నెల్లూరు, కావలి, కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు తదితర ప్రాంతాల్లో మట్టిప్రమిదల విక్రయాలు జోరందుకున్నాయి. వివిధ ఆకృతుల్లో ఉన్న ప్రమిదలను కొనుగోలు చేసేందుకు మహిళలు ఆసక్తి కనపరుస్తున్నారు. ఆత్మకూరులో చిన్నసైజు ప్రమిదలు రూ.10 నుంచి పెద్దసైజు ప్రమిదలు రూ.200 వరకు అందుబాటులో ఉన్నాయి. ఇక దుకాణాల్లో పలు రకాల ఫ్యాన్సీ దీపాలు మార్కెట్‌లోకి వచ్చాయి. వీటి ధర రూ.100 నుంచి 500 వరకు ఉన్నాయి. బ్యాటరీ సాయంతో వెలిగేవి.. నేరుగా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వగలవి అందుబాటులోకి వచ్చాయి. అయితే, వీటిని కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. వివిధ ఆకృతుల్లో ఉన్న ప్రమిదలు, సంప్రదాయం ఉట్టిపడేలా ఫ్యాన్సీ దీపాలను మహిళలు ఆదరిస్తున్నారు.

\- ఆత్మకూరు (ఆంధ్రజ్యోతి)



ఆత్మకూరులో వివిధ ఆకృతుల్లో మట్టి ప్రమిదలు

కీలక శాఖలకు ఇన్‌చార్జులే దిక్కు

- రెగ్యులర్ అధికారుల నియామకంలో జాప్యం
- ఆయా శాఖలపై కొరవడుతున్న పర్యవేక్షణ
- క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు

నెల్లూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కీలక శాఖలు ఇంకా గాడిన పడలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచినా కొన్ని శాఖలకు రెగ్యులర్ అధికారులే కొలువుదీరలేదు. దీంతో ఆ శాఖలన్నీ ఇన్‌చార్జుల పాలనలో నడుస్తున్నాయి. ఇతర శాఖల అధికారులు ఈ శాఖ లకు ఇన్‌చార్జులుగా ఉండటంతో ఎక్కువ సమయం ఈ శాఖలకు కేటాయించలేకపోతున్నారు. దీంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ కొరవడుతోంది. సమస్యల పరి ష్కారంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇన్ చార్జ్ అధికారులు చుట్టపుచూపుతా వచ్చి వెళుతుండ టంతో ఆయా కార్యాలయాల్లోని సిబ్బందిలో కూడా నిర్లక్ష్యం ఆవహించింది. వివిధ పనులపై వస్తున్న ప్రజలకు సమాధానం చెప్పేవారూ కరువవుతుండటం గమనార్హం.

● కీలకమైన సంక్షేమ శాఖలకు ఇన్‌చార్జ్ అధికా రులే దిక్కయ్యారు. కొన్ని శాఖలు చాలా కాలం నుంచి ఇన్‌చార్జ్‌ల పాలనలో సాగుతుండగా, మరికొన్ని ఇటీవల అక్కడ పనిచేస్తున్న అధికారుల పదవీ విరమణతో ఖాళీ అయ్యాయి. సాంఘిక సంక్షేమ శాఖ డీడీ, బీసీ సంక్షేమ శాఖ డీడీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వంటి మూడు ముఖ్యమైన శాఖలకు ఇతర శాఖల అధికారులు హెచ్‌వోడీలు వ్యవహరిస్తున్నారు. అలానే మరో ముఖ్యమైన శాఖ ఐటీడీఏ కూడా ఇన్‌చార్జ్ పాలనలో కునారిల్లుతోంది.

● ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఐఐసీ)లో జోనల్ మేనేజర్ పోస్టుతో సహా పలు డిప్యూటీ జోనల్ మేనేజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఇది ఇబ్బందిగా మారింది. కీలకమైన ఇరిగేషన్ శాఖకు సంబంధించి జిల్లాలో మూడు ఎస్‌ఈ పోస్టులున్నాయి. అన్నింటికీ ఇన్‌చార్జ్ ఎస్‌ఈలే ఉన్నారు. రెగ్యులర్ ఇరిగేషన్, సోమశిల ప్రాజెక్టు, తెలుగుగంగ ప్రాజెక్టులకు చాలా కాలం నుంచి ఇన్‌చార్జ్ ఎస్‌ఈలే దిక్కుగా ఉన్నారు. కాగా వికలాంగుల సంక్షే మ శాఖ ఏడీ పోస్టు కూడా కొన్ని నెలల నుంచి ఖాళీగా ఉంది.

● నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ (నుడా) వైస్ చైర్మన్ పోస్టు కూడా గడిచిన కొంత కాలం నుంచి ఖాళీగా ఉంది. నగరపాలక సంస్థ కమిషనర్ నుడాకు ఇన్‌చార్జ్ వీసీగా వ్యవహరిస్తున్నారు. రియల్ ఎస్టేట్ పుంజుకుంటున్న తరుణం, నుడా పరిధిలో వర్కులు జరగాల్సిన సమయంలో వీసీ పోస్టు ఖాళీగా ఉండడం ఇబ్బంది గా మారింది. ఇక జడ్పీ సీఈవో పోస్టు కూడా ప్రస్తుతం ఇన్ చార్జి పాలనలో నడుస్తోంది. రెగ్యులర్ సీఈవోను ప్రభుత్వం నియమించినా ఆయన గత నెలలో సెలవు పెట్టి వెళ్లిపోయా రు. నెల రోజులు గడుస్తున్నా ఇంత వరకూ తిరిగి రాలేదు.

అధర్మ నిర్మూలనే నరక చతుర్దశి

(7వ పేజీ తరువాయి)

సంహరిస్తుంది. నరకుడి సంహారం అయిన పక్కరోజును సమస్త జీవరాశులు దీపావళిగా పండుగ చేసుకుని హర్షం వ్యక్తం చేస్తాయి. నరక చతుర్దశి రోజు సాయంత్రం ప్రతి ఇంటా దీపాలు వెలిగిస్తారు. టపాకాయలు పేలుస్తారు. దీపావళి సందర్భంగా కేదారేశ్వర వ్రతాలు, ధనలక్ష్మీ పూజలు చేస్తారు. అయితే ఈ ఏడాది టపాకాయల ధరలు భగ్గుమంటున్నాయి. గతేడాది కన్నా 15 నుంచి 25 శాతం పెరిగాయి.

భక్తిశ్రద్ధలతో ధన త్రయోదశి

మార్వాడీలు, జైనులు జరుపుకునే దీపావళి 5 రోజులు పండుగల్లో మొదటిరోజు ధన త్రయోదశిని మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జైన మందిరాల్లో ప్రత్యేక పూజలు, బంగారు దుకాణాల్లో లక్ష్మీ పూజ జరిగాయి.

రేపే దీపావళి అమావాస్య

తిథి ద్వయం కారణంగా ఈ ఏడాది దీపావళి అమావాస్య ఎప్పుడు జరుపుకోవాలనే సంశయం అందరిలో ఉంది. అయితే 31వ తేదీ గురువారమే దీపావళి జరుపుకోవాలని పండితులు తెలియజేశారు. అమావాస్య 31వతేదీ మధ్యాహ్నం 2.47గంటలకు మొదలై నవంబరు 1 సాయంత్రం 4.30గంటలకు ముగుస్తుంది. అందువల్ల ప్రజలు దీపావళి అమావాస్యను 31వతేదీ సాయంత్రం జరుపుకోవాలని సూచించారు. పితృకార్యాలు చేసేవారు నవంబరు 1వతేదీన దీపావళి జరుపుకోవాలని వివరించారు.

రంగడి ఆలయంలో నేడు ఆస్థానం

తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో బుధవారం దీపావళి ఆస్థానం జరుగుతుందని ఆలయ ఈవో ఏ శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 5.30గంటలకు రంగనాథస్వామికి గోపురోత్సవం అనంతరం నరకాసురవధ వేడుక జరుగుతాయని తెలిపారు. గురువారం దీపావళి పర్వదినం సందర్భంగా ఉదయం 8.30గంటకు శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామికి తిరుమంజన సేవలు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం 4.30గంటలకు పేట ఉత్సవం జరుగుతుందన్నారు.

ఇసుక అక్రమ తరలింపుపై కలెక్టర్ సీరియస్

కలువాయి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ తరలింపుపై మంగళవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ సీరియస్ అయ్యారు. మండలంలోని పెన్నబద్వేలు సమీ పంలోని పెన్నానది ఒడ్డున ఉన్న భూముల నుంచి కొందరు అక్రమార్కులు భారీగా ఇసుకను ఎక్స్‌కవేటర్‌తో ట్రాక్టర్లకు లోడ్ చేసి బయటకు తరలించి, రాత్రికిరాత్రే అక్రమ రవాణా చేస్తున్న విషయమై సోమవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా కలెక్టర్ తహసీల్దారు శ్యామ్‌సుందరరాజుకు ఫోన్ చేసి ఇసుకను ట్రాక్టర్లకు లోడ్‌చేసే యంత్రాలను సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. మరోసారి ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశిం చినట్లు సమా చారం. ఈ విషయమై తహసీల్దారు మాట్లాడుతూ మండలంలోని పెన్నానది పరివా హక ప్రాంతంలో ఎక్కడైనా యంత్రాలతో ఇసుక లోడ్ చేసి అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుసుకుంటామని హెచ్చరించారు.

సైన్స్ ఫెయిర్‌లతో సృజనాత్మకత

మంత్రి డాక్టర్ స్వామి ● ముగిసిన జోనల్-3 గురుకులాల సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన

కొండపి, అక్టోబరు 29 : సైన్స్ ఫెయిర్‌లతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. జోన్-3 గురుకులాల జోనల్ (ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, పాక్షిక నెల్లూరు) స్థాయి సైన్స్‌ఫెయిర్ కొండపిలోని గురుకులంలో సోమ, మంగళవారాల్లో జరిగింది. ముగింపు సభలో మంత్రి స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా గురుకులాలు, సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లను తీర్చిదిద్దుతామ న్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ సంజీవరావు, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల గురుకులాల కోఆర్డినేటర్లు డి.జయ, కె.పద్మజ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విజేతలు వీరే..

సైన్స్‌లో..జూనియర్స్ విభాగంలో బోగోలుకు చెందిన డి.వర్షిత (మల్టీ పర్పస్ అగ్రికల్చర్ టూల్స్ అండ్ ఆటోమేటిక్ రైన్ రూఫ్) ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచింది.

మ్యాథ్స్‌లో.. సీనియర్స్‌లో కొత్తకోడూరుకు చెందిన ఎ.డిస్నీసంధ్య ప్రాజెక్టు (అప్లికేషన్స్ ఆఫ్ ట్రిగణమెట్రీ) ప్రథమ, బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన వై.పవిత్ర ప్రదర్శన (సర్కిల్ థీరమ్స్, ఎక్స్‌ప్లైన్డ్ పై వాల్యూ) ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి లభించింది. జూనియర్స్ విభాగంలో కండలేరుకు చెందిన జి.చైత్రకృష్ణ ప్రాజెక్టు (ఫ్రాక్షన్స్ డిస్క్) ప్రథమ సాధించింది.

ఐసీటీలో.. సీనియర్స్‌లో సంగంకు చెందిన పి.ప్రణవిసాయి ప్రాజెక్టు (మేజర్ అండ్ సోలార్ ఫెన్సింగ్ సెక్యూరిటీ సిస్టం) ప్రథమ, జూనియర్స్ విభాగంలో ముత్తుకూరుకు చెందిన వి.సాత్విక ప్రదర్శన (డ్రోన్) ద్వితీయ స్థానాల్లో నిలిచింది.

ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో.. జూనియర్స్ విభాగంలో అదురుపల్లికి చెందిన సిహెచ్. నిత్య ప్రదర్శన (వర్క్ ఆఫ్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్)కు ద్వితీయ బహుమతి దక్కింది.



ఇష్టంగా తినేలా..!

- మధ్యాహ్న భోజనంపై అధికారుల కసరత్తు
- మెనూలో మార్పులపై అభిప్రాయాల సేకరణ
- వచ్చే నెల మొదటివారంలో అధికారుల సమీక్ష
- ఆ తర్వాతే కొత్త మెనూ అమలులోకి..

నెల్లూరు(విద్య), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన పథకం ప్రహసనంగా సాగుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం స్పందించి పునరుద్ధరణకు నడుంబిగించింది. డొక్కా సీతమ్మ మధ్యా హ్న బడి భోజన పథకంగా పేరు మార్పుచేసింది. దీంతోపాటు పిల్లలు ఇష్టంగా తినాలంటే ఏం చేయాలి.. ఎలాంటి మార్పులు అవసరం? అనే విషయాలపై దృష్టి సారించింది. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఇటీవల అన్ని జిల్లాల కలెక్టర్‌ల అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీల నిర్వాహకులతో మాట్లాడి డివిజన్ల వారీగా మూడు బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి మెనూ మార్పులపై అభిప్రాయాలను సేకరించారు. దీనిపై నవంబర్ మొదటి వారంలో రాష్ట్రస్థాయిలో సమీక్ష నిర్వహించి అదే నెల నుంచి అమలు చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

● భోజనానికి 1,64,480 మంది విద్యార్థులు

జిల్లాలోని 2013 ప్రాథమిక పాఠశాలల్లో 80,970 మంది, 259 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 51,231 మంది, 295 ఉన్నత పాఠశాలల్లో 32,279 మంది కలిపి మొత్తం 2567 పాఠశాలల్లో 1,64,480 మంది విద్యార్థులు బడి భోజనం చేస్తున్నారు. రూ.కోట్లు వెచ్చించి మధ్యాహ్నభోజనం అందిస్తున్నా విద్యార్థులు ఆసక్తి కనబరచక పోవడానికి గల కారణాలను అన్వేషిస్తూ సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇటీవల జరిగిన అధికారుల సమీక్షలో విద్యార్థులకు సాంబార్, బాత్‌ను రెండూ కలిపి కాకుండా వేర్వేరుగా వడ్డించాలని, వారంలో ఐదు రోజులు ఇస్తున్న గుడ్డును మూడు రోజులు వేపుడు, కూరరూపంలో ఇవ్వాలని, పచ్చళ్లలో గోంగూర కూడా చేర్చాలని, రాగి జావలో సుగంధ ద్రవ్యాలు కలపాలని, వారంలో అన్ని రోజులూ రాగి జావ ఇవ్వకుండా కేక్, లడ్డూ, ఎండు ఫలాలతో కలిపి ఇవ్వాలని పలువురు అధికారులు ప్రతిపాదించారు. అలాగే ప్రస్తుతం ఇస్తున్న బియ్యాన్ని కాకుండా సన్నబియ్యం సరఫరా చేయాలని, ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలల పిల్లలకు ఒక్కొక్కరికి వంద గ్రాములు, పై తరగతులకు 150 గ్రాముల బియ్యం కేటాయిస్తున్నారు. అయితే వీటి పరిమాణం పెంచాలని, వంట గ్యాస్ రాయితీ దరకు అందించాలని కూడా తెలిపారు. అలాగే పెరిగే నిత్యావసరాలకు అనుగుణంగా వంట తయారీ నిర్వాహకులకు ధరలు చెల్లించాలని, భోజనానికి అనువుగా ఉండే పాత్రలు సమకూర్చడం, వంటగదులు లేనిచోట నిర్మాణాలు చేపట్టడం, ప్రభుత్వం ద్వారానే కందిపప్పు సరఫరా చేయాలని కూడా నిర్ణయించారు. అలాగే ఆర్వో ప్లాంట్స్ నుంచి నీటిని సరఫరా చేయడంతోపాటు వారానికి ఒక రోజు మెనూలో ఏదైనా పండు, మజ్జిగ కూడా చేర్చాలని సూచించారు. వీటన్నింటిపై అభిప్రాయ సేకరణలు పూర్తి చేసి రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదికలు అందచేశారు.

మెనూ మార్పు ఇలా...

వారం	ప్రస్తుతం	ప్రతిపాదన
సోమ	హాట్‌పొంగల్ విత్ బాయిల్డ్ ఎగ్ చింతపండు పులిహోర, దొండకాయ చట్నీ ఉడికించిన గుడ్డు, రాగిజావ	వైట్‌రైస్, ఎగ్ కర్రీ, సాంబార్, చిక్కీమంగళ చింతపండు పులిహోర, దొండకాయ చట్నీ ఎగ్ ఫ్రై, రాగిజావ
బుధ	వెజిటేబుల్ రైస్, ఆలూ కుర్మా ఉడికించిన కోడిగుడ్డు, చిక్కీ	వెజిటేబుల్ రైస్, ఆలూ కుర్మా విత్ ఎగ్ చిక్కీ
గురు	సాంబార్‌బాత్, ఉడికించిన గుడ్డు లెమన్‌రైస్ విత్ టమోటా చట్నీ, రాగిజావ	వైట్‌రైస్ అండ్ సాంబార్, ఎగ్‌ఫ్రై, రాగిజావ
శుక్ర	అన్నం, పప్పుకూర,	అన్నం, పప్పుకూర, ఎగ్ ఫ్రై, చిక్కీ ఉడికించిన గుడ్డు, చిక్కీ
శని	ఆకుకూరలతో వెజ్ రైస్, పప్పుచారు స్వీట్ పొంగల్, రాగిజావ	అన్నం, పప్పుచారు, స్వీట్ పొంగల్, రాగిజావ

బాలుడి అపహరణ కేసు ఛేదన

● కావలి డీఎస్పీ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగింత



అపహరణకు గురైన బాలుడిని తల్లి తండ్రులకు అప్పగించిన డీఎస్పీ శ్రీధర్

కావలి, అక్టోబరు 29 (ఆంధ్ర జ్యోతి): పట్టపగలు ఇంటి ఊయల లోని బాలుడిని అపహరించిన సంఘటన జిల్లాలో సంచలనం అయ్యింది. ఈ కేసును పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఒక్క రోజులోనే కేసును ఛేదించారు. బాలుడి ఆచూకీ గుర్తించి తీసుకొచ్చి తల్లిదండ్రులు రాజేశ్వరి, సురేష్‌లకు మంగళవారం రాత్రి కావలి డీఎస్పీ సమక్షంలో పోలీసులు అప్పగించారు. బాలుడిని పోలీస్ వాహనంలో తీసుకుని రాగానే వాడిని చూసి తలిదండ్రులు ఆనందంతో తీసుకుని హత్తుకున్నారు. కావలి సబ్‌డివిజన్‌లోని పోలీసులు టీమ్‌లుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టినా మంగళవారం ఉదయానికి కూడా ఆ చూకీ తెలియలేదు. దీంతో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ కావలికి వచ్చి దర్యాప్తును వేగవంతం చేశారు. సీసీ ఫుటేజీ, దర్యాప్తులో దొరికిన ఆధారాల మేరకు అపహరణకు పాల్పడిన మహి ళతో ఆ కుటుంబంతో ఉన్న పరిచయం, కావలిలో ఆమె ఎక్కడ పనిచేస్తుందో తెలుసుకుని వారి బంధు వులు, ఆమె పనిచేస్తున్న యజమానుల వద్ద ఆమె ఫోన్ నంబరు సేకరించారు. దీంతో ఫోన్ నంబరు ఆధారంగా ఆమె నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గ పరిధిలో ఉన్నట్లు గుర్తించి అక్కడ పోలీసు లకు కూడా సమాచారం ఇచ్చారు. దీంతో ఇక్కడ నుంచి పోలీసులు టీమ్‌లుగా వెళ్లి ఆమెను పట్టుకుని బాలుడిని తీసుకొచ్చారు. ఆమె ఎందుకు బాలుడిని అపహరించింది దీని వెనుక గల కారణాలు తదితర వివరాలను పూర్తిస్థాయి విచారణ అనంతరం తెలియజేస్తామని పోలీస్ అధికారులు తెలిపారు.

కామాక్షితాయి ఆలయ హుండీల లెక్కింపు

● 56 రోజులకు రాబడి రూ.28,18,925

బుచ్చిరెడ్డిపాళెం, అక్టోబరు 29(ఆంధ్ర జ్యోతి): మండలంలోని జొన్నవాడ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి ఆలయంలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను దేవాదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం లెక్కింపు చేపట్టారు. ఆలయంలోని ప్రధాన హుండీల ద్వారా గత నెల 4వ తేదీ నుంచి ఇప్పటి వరకు 56రోజులకు రూ.28,18,925 ఆదాయం చేకూరినట్టు ఆలయ ఈవో ఏవీ.శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. అలాగే అన్నదానం హుండీల ద్వారా రూ.1,58,863 భక్తులు సమర్పించారన్నారు. అదేవిధంగా 88.870 గ్రాముల బంగారు వస్తువులు, 128 గ్రాముల వెండి వస్తువులు, 11 యూఎస్ఏ డాలర్లు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆర్.కృష్ణచైతన్య, ఏపీజీబీ అధికారులు, ఎస్‌బీఐ విశ్రాంత ఉద్యోగులు, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నాన్ జుడీషియల్ స్టాంపుల పంపిణీ

నెల్లూరు(హరనాథపురం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : దస్తావేజుల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసిన రూ.1.20 కోట్ల విలువైన స్టాంపు కాగితాలను జిల్లాలోని అన్నీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మంగళవారం పంపిణీ చేశారు. జిల్లాకు రూ. 100, రూ.50 స్టాంపులు ప్రభుత్వం నుంచి వచ్చాయి. వీటిని సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల వారీగా పంపిణీ చేశారు. నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి 16 వేలు, కావలికి 8 వేలు, కందుకూరుకు 5వేలు, కోవూరుకు 4 వేలు, ముత్తు కూరుకు 4 వేలు, పొదలకూరుకు 4 వేలు, రాపూరుకు 2 వేలు, ఉదయగిరికి రెండు వేలు వంతున స్టాంపులు పంపిణీ చేశారు.

'సోమశిల'లో 66.480 టీఎంసీల నిల్వ

అనంతసాగరం (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి 19,923 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. డ్యాం పూర్తి సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా 66.480 టీఎంసీలు నిల్వ ఉంది. దిగువ డెల్టాకు 50, కండలేరుకు 10,000, ఉత్తరకాలువకు 300 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

● 'కండలేరు' నీటిమట్టం

రాపూరు (ఆంధ్రజ్యోతి) : కండలేరు డ్యాంలో 43 టీఎంసీల నీరు ఉందని ఏఈ కట్ట తిరుమలయ్య తెలిపారు. ఎగువ ప్రాంతం నుంచి డ్యాంకు ఎటువంటి ప్రవాహం లేదని, అవుట్‌ఫ్లో 1,435 క్యూసెక్కులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

నెల్లూరు టీజీపీ స్పెషల్ కలెక్టర్‌గా వెంకటరెడ్డి

నెల్లూరు (హరనాథపురం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్‌గా డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న కె.వెంకటరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. టీజీపీ ఆత్మకూరు యూనిట్ ఎస్‌డీసీగా వీకే శీనా నాయక్‌ను, రాపూరు టీజీపీ ఎస్‌డీసీగా ఎం.కిరణ్‌కుమార్‌ను నిమిమించారు. కాగా నుడా వీసీగా నెల్లూరులో పనిచేసి పోస్టింగ్ కోసం వేచి చూస్తున్న బాపిరెడ్డి శ్రీకాళహస్తి ఈఓగా నియమితులయ్యారు.











వైభవంగా గంధమహోత్సవం



విద్యుత్ దీపాలంకరణలో దర్గా

ఉదయగిరి రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోనకాలువ సమీపంలో గల హాజరత్ సయ్యదినా మహబూబ్ సుబానీ గంధమహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. హక్కుదారుల ఇంటి నుంచి గంధాన్ని మేళతాళాలు, ఫకీరు జరుబులు, బాణసంచా పేలుళ్ల నడుమ ఊరేగింపుగా దర్గా చేర్చారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం గంధాన్ని భక్తులకు పంచిపెట్టారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు.

జిల్లా క్రికెట్ జట్టుకు నందకుమార్ ఎంపిక

సంగం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వీ గోకుల నందకుమార్‌రెడ్డి జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. నెల్లూరులో జరిగిన అండర్-17 కేటగిరి క్రికెట్ పోటీల్లో నందకుమార్ బౌలర్‌గా ప్రతిభ కనబరిచాడు. దీంతో జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరుపున అతను ఆడనున్నాడు. నందకుమార్ ఎంపికపై హెచ్ఎం బుజ్జయ్య, పీడీ అంజయ్య, ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మద్యం దుకాణం తనిఖీ



వింజమూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఓ మద్యం దుకాణాన్ని మంగళవారం కలిగిరి ఎక్సైజ్ సీఐ జలీల్ పరిశీలించారు. ఈ ఆయన మాట్లాడుతూ 30వతేదీ వరకు పర్మిట్ రూములకు అనుమతి లేదని, ఎక్కడైనా ఎమ్మార్పీకి అధికంగా అమ్మితే ఫోన్ చేయాలని తెలిపారు. హైవే మీద కూడా మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంలేదని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది షాపు యజమాని పాల్గొన్నారు.

క్వారీ పరిశీలన

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని బండకిందపల్లి సమీపంలో గల కంకర క్వారీని మంగళవారం ఆర్ఐ గులాం, వీఆర్వో మాల్యాద్రి, సర్వేయరు వినయ్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ బండకిందపల్లి పంచాయతీ నర్రవాడ గ్రామ సర్వే నెంబర్లు 322/పీ, 322, 324లో 6.36 ఎకరాల భూముల్లో అక్రమ మైనింగ్, కట్టడాలను చేపట్టి ప్రభుత్వ సంపదను దోచుకొంటున్నారని ఏరుకొల్లుకి చెందిన ధనాల పేరయ్య జిల్లా కలెక్టర్, మైనింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడన్నారు. దీంతో తహసీల్దారు నాగరాజు ఆదేశాల మేరకు క్వారీని కలిసి పరిశీలించామన్నారు. పరిశీలనలో గుర్తించిన అంశాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందచేస్తామని తెలిపారు.

లక్ష్మీపురంలో గ్రామసభ

కలిగిరి, అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి): లక్ష్మీపురం పంచాయతీలో మంగళవారం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రీసర్వే భూసమస్యలపై నిర్వహించిన గ్రామసభలో తహసీల్దారు రవీంద్రబాబు మాట్లాడారు. భూసమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రీ సర్వే అనంతరం భూ విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, సర్వే నెంబర్ల సవరణ తదితర అంశాలపై అర్జీలు స్వీకరించారు. భూసమస్యలపై రైతులు పూర్తి పత్రాలతో సంప్రదిస్తే వాటని సరిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అన్నపూర్ణ, వీఆర్వో నరేష్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పేకాట స్థావరాలపై దాడులు

దగదర్తి(బిట్రగుంట) అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): దగదర్తి మండలం కామినేనివారి పాలెం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోని పేకాట స్థావరంపై మంగళవారం మండల ఎస్ఐ జంపాని కుమార్ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.51,330లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

టీడీపీ సభ్యత్వ నమోదును పండుగలా చేసుకుందాం

దగదర్తి (బిట్రగుంట) అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి) టీడీపీ సభ్యత్వ నమోదును పండుగలా చేసుకోవాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదులో మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు మాలేపాటి భానుచందర్ నాయుడు, వడ్డే వినయ్‌కుమార్, గ్రామస్థులు ఉన్నారు.

పోలీసుల రక్తదాన శిబిరం



ఉదయగిరి రూరల్ : రక్తదానం చేస్తున్న యువత, పోలీసులు

ఉదయగిరి రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): పోలీసుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సీఐ వెంకటరావు మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానంలాంటిదని అన్నారు. శిబిరంలో 82 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఏ.శ్రీనివాసులు, ఆదిలక్ష్మి, శివకృష్ణారెడ్డి, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

● పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్

సీతారామపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఎస్ఐ శివకృష్ణారెడ్డి పోలీస్‌శాఖలో అమలవుతున్న ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి, రిసెప్షన్ విధులు తదితరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం. శ్రీనివాసులు, ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

● అమరవీరుల త్యాగం మరువలేనిది

ఆత్మకూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిదని సీఐ జీ గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే నిలిపివేయాలి

అల్లూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎస్సీల్లో విద్వేషాలను రెచ్చగొట్టే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన గోగులపల్లి దళివాడలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడారు. వర్గీకరణ వద్దు ఐక్యత ముద్దు అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళతామన్నారు. నవంబరు 4న అల్లూరులో జరిగే మాలల మహాగర్జనకు మండలంలోని మాల సోదరులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముసలి నరేంద్ర, దానం మాల్యాద్రి, పొంగులూరి సుధాకర్, పొంగులూరి రాజ్‌కిషోర్, సతీష్ గంగపట్నం పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఓటర్ల జాబితా పంపాం

జంపాని కిరణ్,
జలవనరులశాఖ ఏఈ, కావలి



కావలి, అక్టోబరు 29: కావలి మండలంలో సాగునీటి సంఘాల ఓటర్ల జాబితా తయారు కోసం ఆయుకట్టు భూములను సర్వే నంబర్లవారీగా వివరాలను రెవెన్యూ అధికారులకు అందజేశామని మండల జలవనరుల శాఖ ఏఈ జంపాని కిరణ్ తెలిపారు

? : మండలంలో ఎన్ని చెరువుల ఉన్నాయి

! : మండలంలో 30 చెరువులు ఉన్నాయి.

? : ఎన్ని చెరువులకు ఎన్నికలు జరగనున్నాయి

! : 10 చెరువులు చిన్నవి కావటంతో కేవలం 20చెరువుల సాగునీటి సంఘాల ఎన్నిలకు జరుగనున్నాయి

? : ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం చేశారా.

! : ఆయా చెరువుల కింద సాగులో ఉన్న భూముల వివరాల సర్వేనంబర్లను రెవెన్యూ అధికారులకు పంపాము. వాటి ఆధారంగా ఆ సర్వే నంబర్లు ఎవరి సాగులో ఉన్నాయో గుర్తించి రెవెన్యూ అధికారులు ఓటర్ల జాబితా సిద్ధం చేస్తారు.

సాగునీటి సంఘాల ఎన్నికల సందడి

● ఆత్మకూరు నియోజకవర్గంలో 81చెరువులకు ఎలక్షన్లు ● పెరుగుతున్న ఆశావహులు

మర్రిపాడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : సాగునీటి సంఘాల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయటంతో పల్లెల్లో సందడి నెలకొంది. ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో చెరువు నీటి సంఘాల అధ్యక్ష పదవి కోసం ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దీంతో గ్రామాల్లోని టీ దుకాణాలు, రచ్చ బండలపై ఒకటే చర్చలు జరుగుతున్నాయి. వారం క్రితం ఎన్నికల నోటిఫికేషన్ రావటంతో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు ఓటర్ల జాబితా తయారీలో నిమగ్నమయ్యారు. జిల్లాలో నవంబరు 21, 22, 23 తేదీల్లో మూడువిడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలోని మర్రిపాడు మండలంలో 21, ఆత్మకూరులో 16, ఏఎస్‌పేటలో 14, అనంతసాగరంలో 17, చేజర్లలో 12, సంగంలో ఒక చెరువు కలిపి మొత్తం 81చెరువుల అధ్యక్ష పదవులకు ఎన్నికలు జరగనున్నాయి.

ఆర్థికమంత్రిని కలిసిన ఎమ్మెల్యే దగుమాటి



ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవులతో ఎమ్మెల్యే తదితరులు

కావలి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవులను మంగళవారం అమరావతిలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల వివరాలను విన్నవించారు. నిధుల మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం గుంటూరు రేంజ్ ఐజీ త్రిపాఠిని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు.

కావలి మున్సిపాలిటీకి పీఎం స్వానిధి అవార్డు



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న కమిషనర్ శ్రావణ్‌కుమార్

కావలి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆత్మ నిర్భయ నిధి (పీఎం స్వానిధి) పథకం కింద రుణాలు మంజూరులో బెస్ట్‌పెర్ఫార్మెన్స్ కావలి మున్సిపాలిటీ ఎంపికైంది. మంగళవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా బెస్ట్‌పెర్ఫార్మన్స్ అవార్డును కమిషనర్ శ్రావణ్‌కుమార్ అందుకున్నారు. తోపుడుబండ్ల వ్యాపారుల రుణాల మంజూరుకు చేసినందుకు అవార్డుకు ఎంపికైంది.

సీఐ గిరిబాబు బాధ్యతల స్వీకరణ

కావలి రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణ రెండోస్టేషన్ సీఐ గిరిబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉదయగిరి సీఐగా పనిచేసిన ఆయన అక్కడ నుండి గుంటూరు వీఆర్‌కు వెళ్లాడు. బదిలీపై కావలికి తిరిగి వచ్చారు.

వరి సాగుపై అవగాహన

ఉలవపాడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వరిసాగుపై రైతలు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి తిరుమల జ్యోతి తెలిపారు. మంగళవారం ఆత్మకూరు, చాకిచర్లలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నవంబర్‌లో మామిడి పూతలు రావడానికి తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో సచివాలయ వ్యవసాయ, ఉద్యాన వన సిబ్బంది పాల్గొన్నారు.

బాలుడి తల్లిదండ్రులకు పరామర్శ

కావలి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక వెంగళరావునగర్‌లో సోమవారం అపహరణకు గురైన తేజ అనే బాలుడి కుటుంబసభ్యులను మంగళవారం ఎస్పీ కృష్ణక్రాంత్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిలు పరామర్శించారు. ఎస్పీ అక్కడ సీసీ ఫుటేజీలను పరిశీలించి బాలుడి అపహరణ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం బాలుడిని పట్టుకునేందుకు చేపట్టిన చర్యలను గురించి బాలుడి కుటుంబ సభ్యులకు వివరించారు.

పోలీసుల టీమ్ వర్క్‌తో బాలుడి ఆచూకీ లభ్యం :ఎమ్మెల్యే

పోలీస్‌ల టీమ్ వర్క్‌తో అపహరణకు గురైన బాలుడిని పోలీస్‌లు ఒక్క రోజులోనే పట్టుకోగలిగారని కావలి ఎమ్మెల్యేదగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకుంటే ఎవరైనా నేరాలకు పాల్పడాలంటే భయపడతారన్నారు. పొరపాటున నేరాలు చేసినా వాటిని త్వరలో చేదించేందుకు సీసీ ఫుటేజీలు ఉపయోగపడతాయని తెలిపారు.

పంటల పరిశీలన

సీతారామపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారి పీ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పోకలవారిపల్లి,జయపురం గ్రామాల్లో సాగులో ఉన్న వరి,కంది పంటలను అధికారులు పరిశీలించారు. వరిలో కాండం తొలుచు పురుగు ఉన్నట్లు గుర్తించారు. నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో సాంబశివయ్య, ఏహెచ్ఏ శైలేంద్ర, వీహెచ్ఏలు లక్ష్మీనారాయణ, నరేంద్ర, తదితరలు పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

అల్లూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రైతులకు అవసరమయ్యే ఎరువులను సొసైటీలలో అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ తెలిపారు. అల్లూరు పడమర పీఏసీఎస్‌లో ఏడీఏ ఆధ్వర్యంలో రైతులు, రైతు సంఘం నాయకులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎరువులను బయటి మార్కెట్లో అత్యధిక ధరలకు విక్రయించకుండా ముందస్తుగా డీలర్లతో చర్చించారు. అనంతరం ఏడీఏ నాగరాజు మాట్లాడారు. సొసైటీల ద్వారా కూడా ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ సీనియర్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎంఏవో హరినారాయణ పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డుకు మరమ్మతులు చేయాలి

ఉదయగిరి రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్‌రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని మంగళవారం ఆర్‌అండ్‌బీ డీఈ మదన్‌మోహన్, ఏఈ మస్తాన్‌లకు సీపీఎం నేతలతోపాటు కొండకింద గ్రామాల ప్రజలు విన్నవించారు. ఈ సందర్భంగా సీపీఎం నేత కాకు వెంకటయ్య మాట్లాడుతూ వర్షాలకు ఘాట్‌రోడ్డు కోతకు గురై వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఏళ్ల తరబడి రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఘాట్‌రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలన్నారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మైనింగ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

సైదాపురం, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెరుమాళ్లపాడులో మంగళవారం జాన్వీ ఇన్‌ఫ్రా మైనింగ్ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ అధికారి అశోక్‌కుమార్, ఆర్డీవో నాగసంతోషి అనూష, తహసీల్దారు రమాదేవి, మైనింగ్ ఓనర్ నితిన్, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోహెచ్ షెడ్ ఏర్పాటు చేయాలి

బిట్రగుంట, అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి): నిరుపయోగంగా ఉన్న బిట్రగుంట రైల్వే ప్రాంతంలో ఆర్వో హెచ్ షెడ్‌ను ఏర్పాటు చేయాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు ఏకే.మైకేల్, అహ్మద్ బాషా, జహీర్, సాధిక్ బబ్లు, నిజాముద్దీన్, కృష్ణ, సుభానీ డిమాండ్ చేశారు. ఈ విషయంపై మంగళవారం వారు బోగోలు అరవపాలెం కూడలి నుంచి రైల్వే ఎల్సీగేట్ 144 మీదుగా బజారు సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్ మాట్లాడారు. రైల్వే లోకోషెడ్ నిలిపివేసి 40ఏళ్లు పూర్తి అవుతున్నా నేటివరకు ఎలాంటి రైల్వే పరిశ్రమలు రాలేదన్నారు. నిరుపయోగంగా ఉన్న 700 ఎకరాల రైల్వే ప్రదేశంలో ఆర్వోహెచ్ (రొటీన్ ఓవర్ హాలింగ్ షెడ్) ఏర్పాటు చేస్తే ఎంతో ఖర్చు మిగులుతుందని అన్నారు. శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకశ్రద్ధ తీసుకుని ఆర్వోహెచ్ బిట్రగుంటలోనే ఏర్పాటు చేసేలా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో హ్యామెన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్, జైభీం అంబేడ్కర్ సేవాదళ్ వ్యవస్థాపకులు బత్తుల రవిచంద్ర ఉన్నారు.

జోరుగా వరినాట్లు



సంగం మండలంలో మోటార్ల కింద జోరుగా వరినాట్లు వేస్తున్నారు. ప్రధానంగా వెంగారెడ్డిపాళెం, సిద్దీపురం, దువ్వూరు, అనసూయనగర్, మక్తాపురం, అన్నారెడ్డిపాళెం, పల్లిపాళెం తదితర గ్రామాల్లో మోటార్ల కింద మాగాణి భూములు ఉన్నాయి. అక్టోబరు మొదట్లో బీపీటీ -5204 రకం నారుమళ్లు వేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పొలాలు దుక్కి దున్ని సిద్ధం చేశారు. నారు సిద్ధం కావడంతో సుమారు 1000 ఎకరాల్లో జోరుగా నాట్లు వేస్తున్నారు. దీంతో వ్యవ సాయ కూలీలకు చేతినిండా పని దొరికింది.

- సంగం, (ఆంధ్రజ్యోతి)

ఈ సామగ్రిని వినియోగించరా?



సోమశిల జలాశయం వద్ద దశాబ్దకాలంగా ఎంతో విలువైన సామగ్రి తుప్పుపడుతోంది. కంట్రోల్‌రూం, తెలుగుగంగ కాలువ వద్ద నిల్వ చేసిన ఈ సామగ్రిని వినియోగించు కునేలా అధికారులు చర్యలు చేపట్టక పోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి. వాటి బరువుతో జలాశయంపై అదనపు భారం పడుతోంది. సాఫ్ట్‌లాగ్ గేట్ల కోసం తెచ్చిన ఈ పరికరాలను ఇప్పటికైనా వినియోగించాలని రైతులు కోరుతున్నారు.

- అనంతసాగరం, (ఆంధ్రజ్యోతి)







'ఆధార్'లో తప్పులు.. 'అపార్'కు కష్టాలు



శకునాలపల్లి సచివాలయంలో ఆధార్ అప్‌డేట్ కోసం వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

ఉదయగిరి రూరల్, అక్టోబరు 29(ఆంధ్ర జ్యోతి): జాతీయ నూతన విద్యావిధానంలో భాగంగా ప్రతి విద్యార్థికి జీవితకాల గుర్తింపు సంఖ్యతో కార్డు జారీ చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ఆటోమేటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్) పేరు తో 12 అంకెలతో కార్డు జారీ చేసేందుకు అధికా రులు చర్యలు చేపట్టారు. విద్యార్థుల అకడమిక్ పురో గతిని అంచనా వేయడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. జిల్లాలో ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ కార్డులు జారీ చేస్తారు.

● ఆధార్ కార్డుల్లో తప్పులు

గతంలో విద్యార్థులకు అందించిన ఆధార్‌కార్డుల్లో పుట్టిన తేదీ, చిరునామా, విద్యార్థి పేరు, తండ్రి, తల్లి పేర్లలో తప్పులు అధికంగా ఉన్నాయి. దీంతో అపార్ కార్డుల జారీకి కష్టాలు తప్పడంలేదు. కార్డుల జారీ బాధ్యతను ప్రధానోపాధ్యాయుల (హెచ్‌ఎం)కు అప్పగించారు. ఎక్కువమంది విద్యార్థుల వివరాలు పాఠశాల రికార్డుల్లో ఓ రకంగా, ఆధార్‌కార్డుల్లో మరోరకంగా ఉన్నాయి. ఒకసారి అపార్ కార్డు జారీ చేస్తే విద్యార్థి చదువు పూర్తయ్యేవరకు అమలులో ఉంటుంది. దీంతో ఆధార్ సరిచేసుకోవాలని హెచ్‌ఎంలు చెబుతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు అవస్థలు తప్పడంలేదు.

● అప్‌డేట్ కేంద్రాల్లేక అవస్థలు

ఆధార్ కార్డులో తప్పులు సరిచేసుకునేందుకు అప్‌డేట్ కేంద్రాలు లేక గ్రామీణులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తల్లిదండ్రులు పక్క గ్రామాలకు వెళ్లి తప్పులను సవరించుకోవాల్సిన వస్తోంది. ఉదయగిరి మండలంలో అప్పసముద్రం, ఉదయగిరి-1, శకునాలపల్లి సచివాలయాలకు ఆధార్ అప్‌డేట్ కేంద్రాలు మంజూరయ్యాయి. అయితే ఉదయగిరి-1, అప్పసముద్రం సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్‌లు ఆధార్ అధికారులు నిర్వహించే పరీక్ష ఉత్తీర్ణత కాలేదు. దీంతో శకునాల పల్లిలో సచివాలయంలో మాత్రమే పని చేస్తుండ డంతో రెండురోజులుగా పలు గ్రామాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను వెంట తీసుకుని వెళ్లి అక్కడ క్యూకట్టారు. ఇటీవల రెండురోజులపాటు అధికారులు అప్‌డేట్ కేంద్రాలు నిర్వహించినా, ప్రచా రం లేక ఎవరూ సద్వి నియోగం చేసుకోలేదు. స్థానికం గా కొన్ని కేంద్రాల్లో అప్‌డేట్ చేస్తుండడం, ఆధార్ కార్డుల్లో పుట్టిన తేదీ, పేర్లలోని తప్పులు సరి చేయక పోవడంతో విద్యార్థు లకు అవస్థలు తప్పడంలేదు. అంతే కాక దుత్తలూరు, సీతా రామపురం మండలా ల్లో కూడా అప్‌డేట్ కేంద్రాలు లేక వారం తా శకునాలపల్లె సచి వాలయానికి క్యూ కట్టారు. అక్కడ సిబ్బం ది పనిభారంతో అల్లా డుతున్నారు. ఇప్పటి కైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు అనుకూలంగా అప్‌డేట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

చెక్కనగిషీ కేంద్రం అభివృద్ధికి చర్యలు: నాబార్డు డీడీఎం



మాట్లాడుతున్న నాబార్డు డీడీఎం బాబు

ఉదయగిరి రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చెక్కనగిషీ కేంద్రం అభివృద్ధికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని నాబార్డు డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ మేనేజర్ (డీడీఎం) డాక్టర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చెక్కనగిషీ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా చెక్కనగిషీ కేంద్రం అభివృద్ధికి నాబార్డు తోడ్పాటు నందిస్తుందన్నారు. కేంద్రంలో ప్రస్తుతమున్న 450 మహిళలకు చెక్కనగిషీ వస్తువుల తయారీలో నూతన డిజైన్లలో అనుభవజ్ఞులైన వారితో శిక్షణ ఇప్పిస్తామని వివరించారు. శిక్షణ అనంతరం వారికి ఉపాధి అవకా శాలు కూడా కల్పిస్తామని చెప్పారు. మహిళలు త యారు చేసిన వస్తువుల విక్రయాలకు మార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యజ్యోతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, కేంద్రం నిర్వా హకులు గౌసియా, జాకీర్‌హుస్సేన్, పలువురు మహి ళలు తదితరులు పాల్గొన్నారు.

బైకుల చోరీ కేసులో నిందితుడి అరెస్టు



నవీన్‌ను మీడియా ముందు చూపుతున్న పోలీసులు

మర్రిపాడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మండలంలో జరిగిన బైకుల చోరీపై నిఘా పెట్టిన పోలీసులు మంగళవారం నిందితుడి ని అరెస్టు చేశారు. మండలంలోని ఇస్కపల్లికి చెందిన బత్తల నవీన్ బైక్ దొంగతనాలు చేస్తూ జిల్లా సరి హద్దు వద్ద పట్టుబడినట్లు, అతడి వద్ద నుంచి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాస్‌రావు తెలిపారు.

శ్రీవారి ఆభరణాల అప్పగింత

రాపూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెంచలకోనక్షేత్రంలో గత సెప్టెంబరు 25వతేదీ వరకు విధులు నిర్వ హించిన ఈవో కే విజయసాగర్ బాబు, ప్రస్తుతం ఈవో పోరెడ్డి శ్రీనివా సులురెడ్డికి శ్రీవార్ల ఆభరణాలు, హుండీ లెక్కింపులో వచ్చిన బంగారం, వెండి వస్తువులను మంగళవారం లెక్కించి అప్పగించారు. గుంటూరు జ్యూవెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ డీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో వాటిని ఆయన స్వాధీనం చేశారని ఈవో పీ శ్రీనివాసు లురెడ్డి వివరించారు.











గూడు కోసం గోడు




గాంధీనగర్‌లో ఆక్రమిత స్థలాల వద్ద పెంపకందారుల నిరసన

బుచ్చిరెడ్డిపాళెంలోని ఆక్రమిత స్థలాల నుంచి పందుల పెంపకందారులను ఖాళీ చేయించిన అధికారులకు వారికి గూడు కల్పించడంలో నిర్లక్ష్యం వహించారు. పునరావాస స్థలం పరిశీలనకు పంపి, తిరిగొచ్చేలోపు ఇళ్లలోని తమ సామగ్రిని ట్రాక్టర్లకు ఎత్తేశారని బాధితులు వాపోయారు. చేసేదిలేక నగర పంచాయతీ కమిషనర్ నిర్దేశించిన మంగలికట్టకు వెళ్లగా అక్కడ స్థానికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. అక్కడ నుంచి కట్టుబడిపాళెం వెళ్లగా అక్కడ వ్యతిరేకత వ్యక్తమవడంతో సోమవారం రాత్రి రోడ్డుమీదనే ఉండిపోయారు. మంగళవారం ఉదయం కబ్జాస్థలాల వద్దనే షామియానా వేసి బాధితులు నిరసనకు దిగారు. పోలీసులు, తహసీల్దారు, కమిషనర్ సర్దిచెప్పి కొంతమందిని పాత ఐసీడీఎస్ భవనంలోకి, మరికొందరిని రేబాలకు తరలించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సహకారంతో సమస్యను పరిష్కరిస్తామని అధికారులు బాధితులకు తెలిపారు.

- బుచ్చిరెడ్డిపాళెం (ఆంధ్రజ్యోతి)

ఈ సామగ్రిని వినియోగించరా?



సోమశిల జలాశయం వద్ద దశాబ్దకాలంగా ఎంతో విలువైన సామగ్రి తుప్పుపడుతోంది. కంట్రోల్‌రూం, తెలుగుగంగ కాలువ వద్ద నిల్వ చేసిన ఈ సామగ్రిని వినియోగించుకునేలా అధికారులు చర్యలు చేపట్టక పోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి. వాటి బరువుతో జలాశయంపై అదనపు భారం పడుతోంది. సాఫ్టలాగ్ గేట్ల కోసం తెచ్చిన ఈ పరికరాలను ఇప్పటికైనా వినియోగించాలని రైతులు కోరుతున్నారు.

- అనంతసాగరం,(ఆంధ్రజ్యోతి)



ఫారెస్టు అధికారులతో చర్చిస్తున్న సోమిరెడ్డి

సోమశిల దక్షిణ కాలువను త్వరలో పూర్తి చేస్తాం

● సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

పొదలకూరు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి) : పాతికేళ్లుగా అసంపూర్తిగా ఉన్న సోమశిల దక్షిణ కాలువను త్వరలో పూర్తి చేస్తామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అమ్మవారిపాలెం సమీపం వద్ద ఫారెస్టు క్లియరెన్స్ లేక అసంపూర్తిగా ఆగి ఉన్న దక్షిణ కాలువను ఆయన పరిశీలించారు. అనంతరం ఫారెస్ట్ అధికారులు, ఆయా గ్రామాల రైతులు, నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ గతంలో 20ఏళ్లుగా ఎవరు పట్టించుకోని సోమశిల దక్షిణ కాలువను 2018లో టీడీపీ హయాంలో తానే తిరుపతినాయుడుపల్లి వద్ద సైఫాన్ నిర్మించి, అమ్మవారిపాలెం వరకు కాలువ తవ్వించామన్నారు. తర్వాత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అయితే ఈ కాలువ కోసం 650 మీటర్ల పొడవుతో సుమారు 7 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని, దీని కోసం తమసొంత నిధులు రూ.10లక్షలు, అలాగే కాంట్రాక్టర్ సాయంతో ఉచితంగా కాలువ తవ్వించి ఒక బ్రిడ్జి నిర్మాణం చేపడుతామన్నారు. సైఫన్ నిర్మించి అప్పట్లో దక్షిణ కాలువను అమ్మవారిపాలెం దాకా తీసుకురావడంతో 12వేల ఎకరాలకు సాగునీరు అందించామని, ఇప్పుడు అమ్మవారిపాలెం నుంచి ప్రభగిరిపట్నం, కందమూరు వరకు కాలువ నిర్మాణం చేపడితే మరో నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చన్నారు. దీనికి దాతలు కూడా సహకరించాలని కోరారు. అలాగే 15వతేదీన పొదలకూరు సీహెచ్‌సీలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని, సీహెచ్‌సీల ఆధునీకరణను రెండు కరంపెనీల సహకారంతో చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాపూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పీ.రవీంద్రబాబు, దాచూరు డీఆర్‌వో ఖాజారసూల్, ఇరిగేషన్ డీఈ సుధీర్‌బాబు, టీడీపీ నాయకులు తలచీరు మస్తాన్‌బాబు, కోడూరు పెంచలభాస్కర్‌రెడ్డి, అద్దంకి గిరినాయుడు, పులిపాటి వెంకటరత్నంనాయుడు, అక్కెం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్షరాస్యత పెంచేందుకు ‘ఉల్లాస్’: కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరు(విద్య), అక్టోబరు 29 (ఆంధ్ర జ్యోతి) : జిల్లాలో అక్షరాస్యతను పెంచేందుకే ఉల్లాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో మంగళవారం ‘ఉల్లాస్’పై ఎంపీడీవోలు, ఏపీఎంలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 18 ఏళ్లుపైబడిన సుమారు 20వేల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడం, సమాజంలో అందరికీ జీవితకాల అభ్యాసనపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో నిరక్షరాస్యులైన స్వయం సహాయ సంఘం సభ్యులు, అంగన్‌వాడీ ఆయాలు, నైట్ వాచ్‌మెన్ తదితరులను గుర్తించి అక్షరాస్యులుగా చేయాలని సూచించారు. జిల్లాలో సుమారు 90శాతం అక్షరాస్యత ఉండగా దానిని వందశాతం చేయాలన్నారు. ప్రజలకు అవసరమైన క్రిటికల్ లైఫ్ స్కిల్స్ కూడా అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. దీనికోసంగా ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను తయారు చేసి రెండు మండలాల్లో ప్రయోగాత్మకంగా పరీక్షించామని చెప్పారు. నవంబరులో నిరక్షరాస్యులపై రెండు వారాలు సర్వే చేయాలని ఆదేశించారు.

ఇళ్లకు సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోండి...

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై గ్రామ స్థాయి నుంచే విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ అవసరాలకు వినియోగించుకునేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వారి వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు చేయించాలన్నారు. సబ్సిడీలు, రుణ సౌకర్యంతోపాటు కొన్నాళ్ల తర్వాత విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా ఆదాయం కూడా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య డీడీ మహ్మద్ ఆజాద్, ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

● జాయింట్ కలెక్టర్ కార్తీక్



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న జేసీ కార్తీక్

నెల్లూరు (హరనాథ పురం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : గ్రామసభ ల్లో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సర్వేయర్లతో సమీక్ష జరిపారు. చాలా గ్రామాల్లో సభలు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో కూడా సభలు పూర్తయిన వెంటనే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు. వచ్చే నెల 14లోగా అన్నీ గ్రామాల్లో సభలు పూర్తి చేసి ఏ ఒక్క సమస్య పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని లక్ష్యం విధించారు. రీసర్వేకు సంబంధించి ఎక్కువ సమస్యలు వస్తున్నాయని, సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, నెల్లూరు ఆర్డీవో అనూష తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	134
లేయర్ లైవ్	110
స్కిన్ చికెన్	240
స్కిన్‌లెస్	266
లేయర్	187

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.7599
వెండి కిలో ధర	రూ. 100,800
వెండి ఒక గ్రాము	రూ.103.80

‘అపార్’కు కష్టాలు

‘ఆధార్’లో తప్పులు..

● విద్యార్థుల కార్డుల్లో తేడాలు ● సవరించుకుంటేనే అపార్ కార్డు
● అప్‌డేట్ కేంద్రాలు లేక అవస్థలు



శకునాలపల్లి సచివాలయంలో ఆధార్ అప్‌డేట్ కోసం వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

ఉదయగిరి రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): జాతీయ నూతన విద్యావిధానంలో భాగంగా ప్రతి విద్యార్థికి జీవితకాల గుర్తింపు సంఖ్యతో కార్డు జారీ చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ఆటోమేటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్) పేరుతో 12 అంకెలతో కార్డు జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. విద్యార్థుల అకడమిక్ పురోగతిని అంచనా వేయడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. జిల్లాలో ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ కార్డులు జారీ చేస్తారు.

● ఆధార్ కార్డుల్లో తప్పులు

గతంలో విద్యార్థులకు అందించిన ఆధార్‌కార్డుల్లో పుట్టిన తేదీ, చిరునామా, విద్యార్థి పేరు, తండ్రి, తల్లి పేర్లలో తప్పులు అధికంగా ఉన్నాయి. దీంతో అపార్ కార్డుల జారీకి కష్టాలు తప్పడంలేదు. కార్డుల జారీ బాధ్యతను ప్రధానోపాధ్యాయుల (హెచ్‌ఎం)కు అప్పగించారు. ఎక్కువమంది విద్యార్థుల వివరాలు పాఠశాల రికార్డుల్లో ఓ రకంగా, ఆధార్‌కార్డుల్లో మరోరకంగా ఉన్నాయి. ఒకసారి అపార్ కార్డు జారీ చేస్తే విద్యార్థి చదువు పూర్తయ్యేవరకు అమలులో ఉంటుంది. దీంతో ఆధార్ సరిచేసుకోవాలని హెచ్‌ఎంలు చెబుతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు అవస్థలు తప్పడంలేదు.

● అప్‌డేట్ కేంద్రాల్లేక అవస్థలు

ఆధార్ కార్డులో తప్పులు సరిచేసుకునేందుకు అప్‌డేట్ కేంద్రాలు లేక గ్రామీణులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తల్లిదండ్రులు పక్క గ్రామాలకు వెళ్లి తప్పులను సవరించుకోవాల్సిన వస్తోంది. ఉదయగిరి మండలంలో అప్పసముద్రం, ఉదయగిరి-1, శకునాలపల్లి సచివాలయాలకు ఆధార్ అప్‌డేట్ కేంద్రాలు మంజూరయ్యాయి. అయితే ఉదయగిరి-1, అప్పసముద్రం సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్‌లు ఆధార్ అధికారులు నిర్వహించే పరీక్ష ఉత్తీర్ణత కాలేదు. దీంతో శకునాలపల్లిలో సచివాలయంలో మాత్రమే పని చేస్తుండడంతో రెండురోజులుగా పలు గ్రామాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను వెంట తీసుకుని వెళ్లి అక్కడ క్యూకట్టారు. ఇటీవల రెండురోజులపాటు అధికారులు అప్‌డేట్ కేంద్రాలు నిర్వహించినా, ప్రచారం లేక ఎవరూ సద్వినియోగం చేసుకోలేదు. స్థానికంగా కొన్ని కేంద్రాల్లో అప్‌డేట్ చేస్తుండడం, ఆధార్ కార్డుల్లో పుట్టిన తేదీ, పేర్లలోని తప్పులు సరిచేయక పోవడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడంలేదు. అంతేకాక దుత్తలూరు, సీతారామపురం మండలాల్లో కూడా అప్‌డేట్ కేంద్రాలు లేక వారంతా శకునాలపల్లె సచివాలయానికి క్యూకట్టారు. అక్కడ సిబ్బంది పనిభారంతో అల్లాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు అనుకూలంగా అప్‌డేట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

వీఎస్‌యూ అభివృద్ధికి చేయూతనివ్వండి

● సీఎస్‌ఆర్ హెడ్ రాజేష్ రంజన్‌తో వీసీ భేటీ



సీఎస్‌ఆర్ హెడ్ రాజేష్ రంజన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీఎస్‌యూ వీసీ డాక్టర్ విజయభాస్కర్‌రావు

వెంకటాచలం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి) : విక్రమ సింహపురి యూనివర్శిటీ అభివృద్ధికి అదాని కృష్ణపట్నం పోర్టు భాగస్వామ్యం అవసరమని వీఎస్‌యూ వీసీ డాక్టర్ సారంగం విజయభాస్కర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన కృష్ణపట్నం పోర్టును సందర్శించారు. అనంతరం అదాని ఫౌండేషన్ సీఎస్‌ఆర్ హెడ్ రాజేష్ రంజన్‌తో భేటీ అయ్యారు. పారిశ్రామిక శిక్షణకు సంబంధించి వీఎస్‌యూలో కొత్త కోర్సుల ప్రారంభం, సీఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా యూనివర్శిటీ అభివృద్ధికి అందించగల ప్రయోజనాలపై చర్చించారు. వీసీ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలతో విద్యార్థులకు వృత్తిపరమైన అవకాశాలను పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో పారిశ్రామిక శిక్షణకు సంబంధించిన కొత్త కోర్సులను యూనివర్శిటీలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికి పారిశ్రామిక భాగస్వామ్యం ఎంతో దోహదపడుతుందన్నారు. సమర్థవంతమైన శిక్షణ అవకాశాలు అందించడం, పరిశోధనల కోసం సాంకేతిక వనరులు, ప్రాక్టికల్ ట్రైనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పీ చెంచురెడ్డి, డాక్టర్ వై విజయ, కృష్ణపట్నం పోర్టు సిబ్బంది డాక్టర్ రమేష్‌బాబు, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

చెక్కనగిషీ కేంద్రం అభివృద్ధికి చర్యలు: నాబార్డు డీడీఎం



సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు డీడీఎం బాబు

ఉదయగిరి రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చెక్కనగిషీ కేంద్రం అభివృద్ధికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని నాబార్డు డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ మేనేజర్ (డీడీఎం) డాక్టర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చెక్కనగిషీ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా చెక్కనగిషీ కేంద్రం అభివృద్ధికి నాబార్డు తోడ్పాటు నందిస్తుందన్నారు. కేంద్రంలో ప్రస్తుతమున్న 450 మహిళలకు చెక్కనగిషీ వస్తువుల తయారీలో నూతన డిజైన్లలో అనుభవజ్ఞులైన వారితో శిక్షణ ఇప్పిస్తామని వివరించారు. శిక్షణ అనంతరం వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని చెప్పారు. మహిళలు తయారు చేసిన వస్తువుల విక్రయాలకు మార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యజ్యోతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, కేంద్రం నిర్వాహకులు గౌసియా, జాకీర్‌హుస్సేన్, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఐదుగురి డీబార్

వెంకటాచలం, (ఆంధ్రజ్యోతి) : విక్రమ సింహపురి యూనివర్శిటీ పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలల్లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షల్లో ఐదుగురు విద్యార్థులు డీబార్ అయినట్లు వీఎస్‌యూ పరీక్షల నిర్వాహణాధికారిణి డాక్టర్ ఆర్ మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు మొత్తం 7,298 మంది విద్యార్థులకు గాను 6,763 మంది హాజరు కాగా 535 మంది గైర్హాజరయ్యారు. నెల్లూరులోని జగన్స్ డిగ్రీ కళాశాలలో ముగ్గురు, శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఒకరు, కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో ఒకరు డీబార్ అయినట్లు తెలిపారు.

శ్రీవారి ఆభరణాల అప్పగింత

రాపూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెంచలకోనక్షేత్రంలో గత సెప్టెంబరు 25వతేదీ వరకు విధులు నిర్వహించిన ఈవో కే విజయసాగర్ బాబు, ప్రస్తుతం ఈవో పోరెడ్డి శ్రీనివాసులురెడ్డికి శ్రీవార్ల ఆభరణాలు, హుండీ లెక్కింపులో వచ్చిన బంగారం, వెండి వస్తువులను మంగళవారం లెక్కించి అప్పగించారు. గుంటూరు జ్యూవెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ డీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో వాటిని ఆయన స్వాధీనం చేశారని ఈవో పీ శ్రీనివాసులురెడ్డి వివరించారు.

బైక్ ఢీకొని మహిళ మృతి

బుచ్చిరెడ్డిపాళెం (ఆంధ్రజ్యోతి): బుచ్చి మండలం దామరమడుగు సెంటర్‌కు సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం గుర్తుతెలియని బైక్ ఢీకొట్టడంతో ఆ గ్రామానికి చెందిన యాకసిరి సుబ్బమ్మ (58) అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రేషన్ అక్రమాలపై నిరంతర తనిఖీలు

● పౌరసరఫరాల డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి



మాట్లాడుతున్న పట్టాభిరామిరెడ్డి

నెల్లూరు(హరనాథపురం), అక్టోబరు 29 : రేషన్ అక్రమాలపై నిరంతర తనిఖీలు నిర్వహిస్తామని పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. రేషన్ అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కందుకూరులో స్టాక్ పాయింట్లలో తనిఖీ చేయగా ఈ-పాస్ వేలి ముద్ర లేకుండా సరకులు అందచేయటం, తూకంలో తేడాలను గుర్తించామన్నారు. నిరంతర తనిఖీల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఎండీయూ వాహనాల విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, వచ్చే నెల సరకులు ఆ వాహనాల ద్వారానే అందచేస్తారని చెప్పారు. ఎన్నికల హామీలో భాగంగా ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని పట్టాభి తెలిపారు. దీపావళి నాడు తొలి విడత సిలిండర్ అందచేస్తామన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ డీఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వైసీపీ నేత అరెస్టు

మనుబోలు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొమ్మలపూడి గ్రామానికి చెందిన వైసీపీ నేత చెందులూరు శ్రీనువాసులుయాదవ్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ శివరాకేష్ తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు సృష్టించడం, పాతిన బోర్డుల తీసివేయడం వంటిపై తహసీల్దారు సీహెచ్ సుబ్బయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై విచారణ అనంతరం చెందులూరును అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బిల్లుల్లేని ఉప్పుడు బియ్యం స్వాధీనం

నెల్లూరు(క్రైం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజా పంపిణీ వ్యవస్థలోని బియ్యాన్ని రెండు లారీల్లో తరలిస్తున్నారంటూ వచ్చిన సమాచారంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్రమత్తమయ్యారు. నెల్లూరు జాతీయ రహదారిపై నిర్వహించిన తనిఖీల్లో అవి ఉప్పుడు బియ్యం అని తేలింది. వివరాలు ఇలా ఉన్నాయి.. తమిళనాడు, సూళ్లూరుపేట నుంచి రెండు లారీల్లో పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం కావలి వైపు తరలిస్తున్నారని మంగళవారం విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. ఎస్పీ ఆదేశాలతో అప్రమత్తమైన సిబ్బంది నెల్లూరులోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించారు. తమిళనాడు నుంచి విజయవాడకు వెళుతున్న రెండు ట్రాన్స్‌పోర్టు లారీల్లో సుమారు 40 బియ్యం బస్తాలను గుర్తించారు. వాటిని పరిశీలించగా అవి పీడీఎస్ బియ్యం కాదని ఉప్పుడు బియ్యం అని తేలింది. అయితే బిల్లులు లేకపోవడంతో బియ్యాన్ని స్వాధీనం చేసుకుని తరలింపుదారులకు జీఎస్టీ, పెనాల్టీ విధించారు. ఈ తనిఖీల్లో డీసీటీవో విష్ణురావు, ఏవో వేణుగోపాల్, ఎఫ్‌ఆర్‌వో గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బైకుల చోరీ కేసులో నిందితుడి అరెస్టు



నవీన్‌ను మీడియా ముందు చూపుతున్న పోలీసులు

మర్రిపాడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మండలంలో జరిగిన బైకుల చోరీపై నిఘా పెట్టిన పోలీసులు మంగళవారం నిందితుడిని అరెస్టు చేశారు. మండలంలోని ఇస్కపల్లికి చెందిన బత్తుల నవీన్ బైక్ దొంగతనాలు చేస్తూ జిల్లా సరి హద్దు వద్ద పట్టుబడినట్లు, అతడి వద్ద నుంచి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాస్‌రావు తెలిపారు.

ఎమ్మెల్యే మాజీ పీఏ అరెస్ట్

నెల్లూరు(క్రైం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఓ దళిత నాయకుడిపై దాడికి యత్నించడంతోపాటు కులం పేరుతో దూషించిన కేసులో ఓ ప్రజా ప్రతినిధి పీఏగా పనిచేసిన పాతపాటి ప్రభాకర్‌ను వేదాయపాళెం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పీఏగా నగరానికి చెందిన ప్రభాకర్ పనిచేశారు. తెలుగుదేశం పార్టీ దళిత విభాగం రాష్ట్ర నాయకుడు, బుజబుజ నెల్లూరుకు చెందిన మాతంగి కృష్ణ మోటరు సైకిల్‌పై వెళ్తుండగా జ్యోతినగర్ ప్రాంతంలో ప్రభాకర్, మరి కొంతమంది అతన్ని అడ్డగించి దాడి చేశారు. హత్యా యత్నానికి పాల్పడటమే కాకుండా కులం పేరుతో దూషించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వేదాయపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం నిందితుడైన ప్రభాకర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.

పోర్టు నుంచి ఎగుమతులతో ధాన్యానికి మద్దతు ధర

● జిల్లా రైస్ ఇండస్ట్రీ అధ్యక్షుడు రంగయ్యనాయుడు

నెల్లూరు (సాంస్కృతికం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లా రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాలంటే అదానీ కృష్ణపట్నం పోర్టు కంటైనర్లలో ఎగుమతులకు అవకాశం కల్పించాలని జిల్లా రైస్ ఇండస్ట్రీ అధ్యక్షుడు యలమూర్తి రంగయ్య నాయుడు, కార్యదర్శి మునగా నాగేశ్వర రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వారు మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల తో మాట్లాడారు. ఈ ఏడాది జిల్లాలో పుష్కలంగా నీరు ఉండటంతో లక్షలాది టన్నుల ధాన్యం పండుతుందని చెప్పారు. కృష్ణపట్నం రేవు ద్వారా కంటైనర్ల ను రైస్ ఇండస్ట్రీకి కేటాయించాలని కోరారు. ఈ విషయమై అధికారుల నుంచి ముఖ్యమంత్రి వరకు వినతిపత్రాలు ఇస్తున్నామన్నారు. కాలుష్య నివారణకు రైస్ ఇండస్ట్రీ తరపున సహకరిస్తామన్నారు. అయితే నెల్లూరు నగరం నుంచి రైస్ ఇండస్ట్రీ తరలి కొత్త ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రభుత్వం రైస్ మిల్లులకు ఇచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను స్పష్టం చేయాలని కోరారు.

న్యూస్ బాక్స్

బహుమతుల ప్రదానం

మనుబోలు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): పవర్‌గ్రిడ్ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన అవినీతి రహిత అవగాహన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మడమనూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ అధికారులు మంగళవారం అవినీతి రహిత భారతదేశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ జనరల్ మేనేజర్ పరమేశ్వరరావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ రాములు, చీఫ్ మేనేజర్ దినేష్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం వీవీ.రాధాకృష్ణ పాల్గొన్నారు.

'ప్రత్యామ్నాయం చూపకుండా తొలగించొద్దు'

నెల్లూరు (వైద్యం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని 17వ డివిజన్‌లో రోడ్డు పక్కన చిరువ్యాపారాలతో జీవనం సాగించే వారికి ప్రత్యామ్నాయం చూపకుండా దుకాణాలను తొలగించటం సరికాదని సీపీఎం నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణకు వినతిపత్రం అందించారు. చిరువ్యాపారుల జీవనోపాధికి ఇబ్బంది కలిగించకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, బత్తల క్రిష్ణయ్య కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిన్నెర కుమార్, సతీష్, నజీర్, ప్రసాద్, మధు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ'ల తనిఖీల్లో విఫలం

తోటపల్లిగూడూరు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారని నరుకూరు ఎంపీటీసీ కొణతం రఘుబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదుగురు పిల్లలు ఉంటే 20 మందికి హాజరు వేస్తున్నారని ఆరోపించారు. అలాగే 2014 నుంచి 19వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న గృహాలకు బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ శేషమ్మ, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీఈఏ నాయకులతో స్టాఫ్ నర్సుల కార్యవర్గం

నెల్లూరు(హరనాథపురం), అక్టోబరు 29 : జిల్లా స్టాఫ్ నర్సుల సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఏపీజీఈఏ నాయకులను వారి కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిసింది. ఎన్నికల్లో తమకు మద్దతు ప్రకటించి నందుకు కృతజ్ఞతలు తెలిపింది. ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి పీవీఎస్‌టీ రాంప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై రమణారెడ్డి, నర్సుల సంఘం అధ్యక్షురాలు వై సత్యవతి, నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో అవినీతి నిర్ధారణ

● అక్రమాలను తేల్చిన సామాజిక తనిఖీ ● 11 గ్రామాల్లో రూ.2.23 లక్షల జరిమానా

నెల్లూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు రూరల్ మండలంలోని 11 గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల్లో అవినీతి, అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందాలు తేల్చాయి. ఈ నెల 20వ తేదీ నుంచి క్షేత్ర స్థాయిలో నిర్వహించిన తనిఖీల వివరాలను మంగళ వారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల స్థాయి సభలో అధికారులు వెల్లడించారు. మండలంలోని 17 గ్రామాలకుగాను 11 పంచాయతీల్లో రూ.2.23 లక్షల మేర అక్రమాలు, అవినీతి జరిగినట్లు గుర్తించిన తనిఖీ బృందాలు, ఆ మొత్తాన్ని స్థానిక 'ఉపాధి హామీ' ఉద్యోగుల నుంచి రికవరీ చేయాలని నిర్ణయించారు. కొత్తవెల్లంటిలో పశుసంవర్థక శాఖ సమన్వయంతో నిర్మించిన మినీ గోకులాన్ని గుర్తించిన స్థలంలో కాకుండా మరోచోట నిర్మించారని



సభలో వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

అభ్యంతరం వ్యక్తం చేసిన తనిఖీ బృందం రూ.1.23 లక్షలను సదరు లబ్ధిదారుడి నుంచి రికవరీ చేయాలని సూచించారు. ములుముడిలో రూ.33 వేలు, ఉప్పుటూరులో రూ.38 వేలు విలువ చేసే కాలువల తవ్వకాలు కనిపించడంలేదని, అవి ఎక్కడ తవ్వారో స్పష్టత లేదని, ఆ మొత్తాన్ని స్థానిక ఉపాధి పథకం ఉద్యోగుల నుంచి రికవరీ చేయాలని తేల్చారు. మిగిలిన గ్రామాల్లోనూ లెక్కల్లో తేడాలున్నాయంటూ జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ గంగా భవానీ, డీపీవో డీ విజయలక్ష్మి, ఎంపీపీ విజయకుమార్, వైస్ ఎంపీపీ రవీంద్రరెడ్డి, అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి, ఎస్ఆర్పీ మణికంఠ, జేక్యూసీవో కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ టిడ్కో ఇళ్లు

● ఎండీ సునీల్ కుమార్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పేదలందరికీ టిడ్కో ఇళ్లు అందజేస్తామని టిడ్కో ఎండీ సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరానికి విచ్చేసిన ఆయనకు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ స్వాగతం పలికారు.



టిడ్కో ఎండీని సత్కరిస్తున్న మల్లికార్జునయాదవ్

సునీల్ మాట్లా డుతూ పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, టిడ్కో చైర్మన్ వేముల పాటి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిరుపేదలందరికీ ఇళ్లు అందుతాయన్నా రు. ఈ కార్యక్రమంలో జమీర్, రవి, కృష్ణారెడ్డి, లాయర్ శ్రీరామ్, సుందర్రామిరెడ్డి, నాగరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి ప్రారంభం

పొదలకూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : పొదలకూరు పట్టణంలోని గేట్ సెంటర్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన బ్రాంచ్‌ను గుంటూరు రీజియన్ ఆర్ఎంఎస్‌కె.కిరణ్‌రెడ్డి మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దేశంలో రెండో స్థానంలో తమ బ్యాంకు సేవలు అందిస్తుందన్నారు. డిజిటల్ సేవలో నెంబర్‌వన్‌గా ఉం దన్నారు. 9600 బ్రాంచీలతో ప్రజలకు సేవలందిస్తుందన్నారు. గుంటూరు రీజియన్ పరిధిలో రూ.10వేల కోట్లకు వ్యాపా రాన్ని తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామన్నా రు. గ్రామీణ రైతులకు పంట రుణాలు, వ్యవసాయ రుణాలు, గృహ, విద్య, బంగారు రుణాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జోన్ మేనేజర్ రితీష్‌కుమార్, డీజీఎం సూర్యప్రసాద్, బిజినెస్ డెవలప్‌మెంట్ డీజీఎం ఎంవీఎస్ సుధాకర్, డిప్యూటీ రీజియన్ హెడ్.చంద్రమౌళి, పొదలకూ రు బ్రాంచ్ మేనేజర్ గంగినేని రాజేష్, బ్యాంకు బిల్డింగ్ యజమాని బోగోలు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

పొదుపు సంఘాల సభ్యులతో విచారణ

బుచ్చిరెడ్డిపాళెం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): నాగాయగుంట గ్రామానికి చెందిన పొదుపు సంఘాల్లో కొందరు గత సీసీపై ఉన్నతాధికారులకు చేసిన ఫిర్యాదుల మేరకు మంగళవారం డీఆర్‌డీఏ నుంచి వచ్చిన క్రైమ్ కంప్లైంట్స్ కమ్యూనిటీ కోఆర్డినేటర్(ఎల్‌సీసీసీ) హరి గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పొదుపు సభ్యులు రుణాలు పొందాలంటే వీవోఏకి లక్షకు రూ.1000, స్త్రీనిధి రుణానికి రూ.7,200 ఇవ్వాల్సిందేనని ఆయన ఎదుట ఆవేద వ్యక్తం చేశారు. అయితే ఈ రెండు రకాల రుణాలకు గత సీసీ స్వయంగా సభ్యుల నుంచే తీసుకున్నాడని, తమకు సంబంధంలేదని వీవోఏ, ఆమెతో వచ్చిన సభ్యులు తెలిపారు. నాగాయగుంట పంచాయతీ అనంతనారాయణపురం గ్రామంలోని పలు గ్రూపుల సభ్యులు అక్కడికి చేరుకుని లంచం తీసుకుంటుందంటూ వీవోఏపై ఎల్‌సీసీసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని ఆయన చెప్పారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం : డీఎస్పీ

పొదలకూరు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ర క్తాన్ని కృత్రిమంగా సృష్టించలేమని.. అందుకే రక్త దానం ప్రాణదానంతో సమానం అని నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు అన్నా రు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన



రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

రక్తదాన శిబిరాన్ని స్థానిక సీఐ రాంబాబు, ఎస్ఐ హనీఫ్, సీహెచ్‌సీ సూపరిం టెండెంట్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నజ్మాసుల్తా నాతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తలచీరు మస్తాన్‌బాబు, బక్కయ్యనాయుడు, గంటా మల్లికార్జున్‌యాదవ్, విశ్వరాయుడు, అయ్యన్న, జన సేన నేత మనోజ్ పాల్గొన్నారు.

అంతా సక్రమమైతేనే మార్టిగేజ్

● కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు(సిటీ), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పురపాలక శాఖ అనుమతు ల్లో భాగంగా అంతా సక్రమంగా ఉంటేనే మార్టిగేజ్ విడుదల



భవనాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ సూర్యతేజ

చేస్తామని కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ తెలిపారు. మంగళవారం నగరంలోని జగదీష్‌నగర్, చిల్డ్రన్స్‌పార్కు, పొదలకూరురోడ్డు, పోలీసుకాలనీ ప్రాంతాల్లో భవనాల మార్టిగేజ్ విడుదలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులపై స్వయం గా పరిశీలన జరిపారు. నిబంధనలు అతిక్రమించిన వారికి మార్టిగేజ్ విడుద ల చేయడం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో సిటీప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : ఆర్డీవో

పొదలకూరు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి) : భూముల రీ సర్వేలో జరిగిన అవకతవకలను సరి చేయడం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు నెల్లూరు ఆర్డీవో నాగసంతోష్ అనూష అన్నారు. మంగళవారం మండలంలోని మరుపూరు గ్రామ సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే వాటిని పరిష్కరించేందుకు అర్జీల రూపంలో తీసుకుని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. పొరపాటుగా పేర్లు నమోదు అయిన వాటిని కూడా పరిశీలించి తొలగిస్తామని తెలిపారు. సమస్యలపై పలువురు రైతులు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శివకృష్ణ, వీఆర్వో గుణశేఖర్, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు కలిచేటి ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

పందుల నిర్వాహకుల సమస్యలు పరిష్కారించాలి

బుచ్చిరెడ్డిపాళెం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): బుచ్చి నగర పంచాయతీ పరిధిలోని పందుల నిర్వాహకుల పునరావాస సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల ఇన్‌చార్జి ముత్యాల గుర్నాథం కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించి 3రోజులుగా జగనన్న కాలనీల చుట్టూ తిప్పడం సరికాదన్నారు. ఇప్పటికే వాళ్లలో గర్భిణులు, చిన్నారులు, పిల్లల తల్లులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులు అఖిలపక్ష సమావేశం పెట్టి అందరి సలహాలు తీసుకుని ఖాళీ చేయించివుంటే సమస్య ఉండేదికాదన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, జానీబాషా పాల్గొన్నారు.

రీసర్వే గ్రామసభలో వినతుల వెల్లువ

విడవలూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దంపూరులో మంగళవారం జరిగిన రీ సర్వే గ్రామసభలో రైతుల నుంచి వినతులు వెల్లువలా వచ్చాయి. ఈ గ్రామంలో గత వైసీపీ ప్రభుత్వంలో సుమారు 2,600



అధికారులకు సమస్యలు తెలుపుతున్న రైతులు

ఎకరాలకు రీసర్వే నిర్వహించారు. ఈ రీసర్వేలో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నాయి. భూములు ఉన్నవారికి లేనట్లు, లేనివారికి ఉన్నట్లు, జాయింట్ ఎల్‌పీఎం నెంబర్లు కేటాయించారు. విస్తీర్ణం హెచ్చుతగ్గులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఆ తప్పులు సరిచేయాలని దాదాపు 100 మందికి పైగా రైతులు ఫిర్యాదులు అందాయి. ఈ విషయంపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ఈ సమావేశంలో గ్రామ సర్పంచు సురేంద్రరెడ్డి, టీడీపీ నాయకులు కొమ్మి శ్రీధర్‌నాయుడు, విజయరాఘవన్, తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్‌కు అధునాతన వైద్యం

● జీజీహెచ్‌లో వైద్యులు, నర్సుల అవగాహన ర్యాలీ

నెల్లూరు (వైద్యం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : బ్రెయిన్‌స్ట్రోక్ వ్యాధికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆధునాతన వైద్యం అందిస్తున్నట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్ తెలియచేశారు. మంగళవారం బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా జీజీహెచ్‌లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు.



జీజీహెచ్ ర్యాలీలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది

న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ఫణికుమార్ మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన జీవన విధానం, జంక్‌ఫుడ్, బీపీ, షుగర్ అదుపులో లేకపోవటం, మద్య.. ధూమపానం వంటి కారణాలతో స్ట్రోక్ వస్తుందన్నారు. స్ట్రోక్‌కు గురైన వారు మొదటి 4 గంటల్లోపు ఆసుపత్రికి వస్తే రూ.40వేల విలువైన ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోవింద్, పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మస్తాన్‌బాషా. డాక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, బ్రెయిన్‌స్ట్రోక్ డే సందర్భం గా నగరంలోని పలు ఆసుపత్రుల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ బిందుమీనన్

● పక్షవాతం వచ్చే అవకాశం ఉప్పుడు ప్రతి నిమిషం ఎంతో విలువైనదని, సకాలంలో స్పందిస్తే పక్షవాతాన్ని జయించవచ్చని అపోలో ఆసుపత్రి న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ బిందు మీనన్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్ వెల్లడించారు. మంగళవారం ఆసుపత్రిలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో న్యూరాలజీ వైద్యులు డాక్టర్ రశ్మీ, డాక్టర్ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

● బ్రెయిన్‌స్ట్రోక్ రోగ నిర్ధారణ, చికిత్సకు ఆధునిక విధానాలు అందు బాటులో ఉన్నాయని మెడికవర్ ఆసుపత్రి న్యూరో ఫిజీషియన్ డాక్టర్ దీక్షాంతి నారాయణ్ వెల్లడించారు. మంగళవారం ఆసుపత్రిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. స్ట్రోక్ ఆరోగ్యకరమైన వ్యక్తిని ఒక్కసారిగా వికలాంగుడిగా మారుస్తుందన్నారు. పక్షవాతం వచ్చిన వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ వైష్ణవి, న్యూరోసర్జన్ డాక్టర్ దినేష్, న్యూరో సర్జన్ డాక్టర్ ధీరజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● నగరంలోని ఎనెల్ ఆసుపత్రిలో మంగళవారం బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. డాక్టర్ లావణ్య, డాక్టర్ హరితకుమారి మాట్లాడుతూ స్ట్రోక్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆహారపు అలవాట్లు, యోగా, ఒత్తిడిని ఎలా అధిగమించాలో తెలియచేశారు.

● బ్రెయిన్ స్ట్రోక్‌తో ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సుజయ్ సదా తెలిపారు. ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా వివేకానంద వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మంగళవారం వాకర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, కార్యదర్శి స్వర్ణ రమే ష్‌బాబు, కోశాధికారి కే జయదేవ్, వ్యవస్థాపకుడు మేకల నరేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

సైదాపురం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరుమాళ్లపాడులో మంగళవారం జాన్వీ ఇన్‌ఫ్రా మైనింగ్ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పొల్యూషన్ అధికారి అశోక్‌కుమార్ మాట్లాడుతూ మైకా, పల్స్‌ఫర్, క్వార్ట్జ్ వెలికితీ సేందుకు ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన వినతులను స్వీకరించి, మైనింగ్ అనుమతుల కోసం ఉన్నతాధికారులకు నివేదిక అందచేయను న్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న అశోక్‌కుమార్

ఈ కార్యక్రమంలో ఆర్డీవో నాగసంతోషి అనూష, తహసీల్దారు రమాదేవి, మైనింగ్ ఓనర్ నితిన్, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలపై విద్యార్థుల సదస్సు

నెల్లూరు(క్రైం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం విద్యార్థులకు పోలీసుల త్యాగాలపై సదస్సు నిర్వహించారు. ఏఎస్పీ సీహెచ్ సౌజన్య మాట్లాడుతూ సమాజం కోసం ప్రజా సంరక్షణ కొరకు అహర్నిశలు విధి నిర్వహణలో శ్రమించే పోలీసుల త్యాగాలను ఎన్నటికీ అందరం గుర్తుం చుకోవాలన్నారు. యువత గంజాయికి దూరంగా ఉండాలని, ఆ



మాట్లాడుతున్న ఏఎస్పీ సౌజన్య

అలవాటు సరదాగా ప్రారంభమై జీవితాన్ని సర్వనాశనం చేస్తుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ నరసింహారెడ్డి, నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

● 'ఆరోగ్య సురక్ష'లో ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో నారా లోకేష్ ఆరోగ్య సురక్షను ప్రారంభించామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గొల్లకందుకూరు గ్రామంలో 2వ వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పల్లెల్లో అనేక మంది పేదలు సకాలంలో వైద్యం చేయించుకోలేక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకే 'ఆరోగ్య సురక్ష' నిర్వహిస్తు న్నామని తెలిపారు. తమకు సహకరి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

స్తున్న మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, చక్రవర్ధన్‌రెడ్డి, పొణక శివకుమార్ రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నాగబాబు జన్మదిన వేడుకలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదె ల నాగబాబు పుట్టినరోజు వేడుకలను మంగళ వారం ఏసీ నగర్‌లో ఉన్న పార్టీ నగర కార్యాలయంలో వీరమహిళలు ఘనంగా నిర్వహించారు. నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడు తూ పార్టీలో నాగేంద్రబాబు పాత్ర కీలకమని, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, కోలా విజయలక్ష్మి, నాగరత్నం, షేక్ ఆలియా తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ మార్పిడి గర్భిణికి ప్రసవం

● 'నారాయణ' మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్

నెల్లూరు (వైద్యం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : నారాయణ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేసిన గర్భవతికి విజయవంతంగా ప్రసవం చేసిన ట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి వెల్లడించా రు. ఆసుపత్రిలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కిడ్నీ మార్పిడి చేయించుకున్న తర్వాత మహిళలు గర్భం దాల్చటం చాలా అరుదుగా జరుగుతుందన్నారు. రాయలసీమ పరిసర జిల్లాల్లో ఇదే మొదటిదని చెప్పారు. కిడ్నీ వైద్య నిపుణుడు డాక్టర్ కొల్లా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధులతో బాధపడేవారు, క్రయాటిన్ లెవల్స్ ఎక్కువ ఉన్నవారు గర్భం దాల్చటం అసాధ్యమన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేత మాట్లాడుతూ కిడ్నీ మార్పిడి వల్ల గర్భదాల్చటం కష్టమని, ఒకవేళ గర్భందాల్చినా అబార్షన్ అయ్యే అవకాశం ఉందన్నారు. కానీ సదరు మహిళకు అలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోనెటాలజిస్ట్ డాక్టర్ గోకుల్ కృష్ణన్, డాక్టర్ దీప్తి, ఏజీఎం శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో టపాసుల దుకాణాలు తొలగించాలి : ఎస్ఎఫ్ఐ

నెల్లూరు(విద్య), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల్లో టపాసుల వ్యాపారం చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, వెంటనే ఆ దుకాణాలను తొలగించాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. నగరం లోని ఆర్ఎస్ఆర్ఎం ఉన్నత పాఠశాల ఆవరణలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేయడంపై మంగళవారం ఆందోళన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు నరేంద్ర మాట్లాడుతూ వందలాదిమంది విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులు బాణసంచా వ్యాపారానికి అనుమతులు ఇవ్వడం సరికాదన్నారు. పాఠశాల మైదానాల్లో టపాసుల దుకాణాలు తొలగించాలని, లేకపోతే ఆ పాఠశాలకు సెలవులైనా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు చరణ్, విష్ణు, జీవన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు అపుస్మా అభినందనలు

నెల్లూరు(విద్య), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఆర్ బాలాజీరావుకు జిల్లా అపుస్మా నేతలు అభినందనలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం డీఈవోను సత్కరించారు. అపుస్మా జిల్లా అధ్యక్షుడు కర్తం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సీసీఈ మార్క్స్ మొబైల్ ఫోన్‌లో అప్‌లోడ్ చేసే విధానం కష్టంగా ఉందని, డెస్క్‌టాప్‌కు అకాశం ఇవ్వాలని కోరారు. ఇదికాక పలు సమస్యలు తెలియచేయడంతో డీఈవో సానుకూలంగా స్పందించారు. కార్యక్ర మంలో అపస్మా నాయకులు కిషోర్, అలీ, సుబ్బయ్య, కొండారెడ్డి, రాజేష్, రమణకుమార్, సుధాకర్, పీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
7
తిరుపతి
జిల్లా వార్తలు
బుధవారం 30 అక్టోబరు 2024

జిల్లాలో అత్యధికంగా

భూ కబ్జాలు

- ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఇక్కడే ఎక్కువ
- డిప్యూటీ కలెక్టర్లతో క్షేత్రస్థాయి పరిశీలన చేయిస్తాం
- కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్లు, రిసార్టులకు భూములిస్తాం
- పులికాట్ పూడికతీతపై ప్రత్యేక దృష్టి
- మీడియాతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్


సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి

తిరుపతి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): 'గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా భూకబ్జాలు విపరీతంగా జరిగాయి. ఇందులో తిరుపతి జిల్లాలో అత్యధికంగా భూములను ఆక్రమించారు. వీటిపై ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నాం' అని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా మంగళవారం ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. జిల్లాలో నిషేధిత జాబితా నుంచీ ఎక్కువగా భూములు తొలగించి ఫ్రీహోల్డులో ఉంచారని, వాటిలో చాలావరకూ రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని గుర్తించామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత జాబితా నుంచీ భూములను తొలగించిన చోట్ల, రిజిస్ట్రేషన్లు జరిగిన చోట్ల క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలిస్తున్నారన్నారు. దీనికోసం ప్రత్యేకంగా డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను నియమిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఏడుగురు ఆ స్థాయి అధికారులు సర్వే చేస్తున్నారని వివరించారు. నవంబరు 15వ తేదీ నాటికి మొత్తం పరిశీలన పూర్తి చేసి ప్రభుత్వానికి స్టేటస్ రిపోర్టు అందజేస్తారని మంత్రి వివరించారు. ఇక, శ్రీవారు కొలువైన తిరుపతి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా.. అభివృద్ధిలో భాగస్వామినైనందుకు గర్విస్తున్నానని మంత్రి సత్యప్రసాద్ అన్నారు. రోజుకు లక్ష మందికిపైగా యాత్రికులు రాకపోకలు సాగించే తిరుపతిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఆతిథ్య రంగంలో కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్లు, రిసార్టుల ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి అవసరమైన భూములు కేటాయిస్తామన్నారు. పులికాట్ సరస్సు ఆక్రమణలకు గురైందని, సముద్ర ముఖద్వారాలు పూడిపోవడంతో నీటి నిల్వ తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పూడికతీత, ఆక్రమణల తొలగింపునకు సంబంధించి కలెక్టర్ ప్రతిపాదనలు రూపొందించారని, వాటిపై ప్రభుత్వం తగిన విధంగా నిర్ణయం తీసుకుంటుందన్నారు.

గంజాయి, డ్రగ్స్‌పై ఆందోళన

గత ప్రభుత్వ తప్పిదాలు, నిర్లక్ష్యం వల్ల తిరుపతి ప్రాంతంలో గంజాయి, డ్రగ్స్ వాడకం పెరుగుతోందని మంత్రి అనగాని ఆందోళన వ్యక్తంచేశారు. గత ఐదేళ్లలో వీటికి బానిసలుగా మారిన వారిని మంచి దారిలో నడిపించే ప్రయత్నం తమ కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. తిరుపతి పరిసరాల్లో జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థలు అధికంగా ఉండటం కూడా డ్రగ్స్ వినియోగం పెరగడానికి కారణం కావచ్చని అభిప్రాయపడ్డారు. జిల్లా పోలీసు యంత్రాంగం ద్వారా ఆయాచోట్ల విద్యార్థులను చైతన్యపరిచేందుకు, మార్పు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. హామీల అమలు గురించి వివరించారు. సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ శుభం బన్సాల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, డీఆర్వో పెంచల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిపై ప్రతి నెలా సమీక్ష

జిల్లా అభివృద్ధికి సంబంధించి ప్రతి నెలా అధికార యంత్రాంగంతో సమీక్షిస్తామని మంత్రి సత్యప్రసాద్ వెల్లడించారు. అభివృద్ధిపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ చేసిన కొన్ని సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. తమది ప్రో యాక్టివ్ ప్రభుత్వమని ప్రజలకు మేలు చేసే నిర్ణయాలతో ముందుకు వెళతామన్నారు. ఇసుకపై ప్రజల్లో అపోహలు ఉన్నాయని అభిప్రాయపడిన మంత్రి.. ఇసుకను ప్రజలకు ఉచితంగా ఇస్తామన్నారు. సీనరేజీ విధిస్తే దానిపై జీఎస్టీ కూడా తోడై పేదలపై భారం పడుతుందన్నారు. అందుకే పేదలు, ప్రజల అవసరాలకు వీలుగా ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లపై ఇసుక తరలింపునకు సీనరేజీని సీఎం చంద్రబాబు తొలగించారన్నారు. ఇసుక అక్రమ రవాణాను, పక్క రాష్ట్రాలకు తరలించడాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. సత్యవేడు నియోజకవర్గం తమిళనాడు సరిహద్దుల్లో.. చెన్నైకి చేరువగా ఉండటం వంటి కారణాలతో ఇసుక స్మగ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించామన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.



జిల్లా ఓటర్లు

18,10,846 మంది

ముసాయిదా జాబితా విడుదల

మే నాటితో పోలిస్తే తగ్గిన ఓటర్లు 2,134

ఓటర్ల నమోదుకు వచ్చే నెల 28 వరకు గడువు

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఓటర్ల ముసాయిదా జాబితాను కలెక్టర్ వెంకటేశ్వర్ మంగళవారం రాత్రి విడుదల చేశారు. ముసాయిదా జాబితా ప్రకారం 18,10,846 మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు. ఆగస్టు 20 నుంచి ఓటర్ల సవరణ ప్రక్రియ ప్రారంభించారు. అలాగే కొత్త ఓటరుగా నమోదుకూ ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చింది. కాగా, జిల్లాలో ముఖ్యంగా చంద్రగిరి, తిరుపతిలో అత్యధికంగా బోగస్ ఓట్లు ఉన్నాయని కూటమి నేతలు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. గత రెండు నెలలుగా బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల సమాచారాన్ని సేకరించారు. చాలాచోట్ల పొరబాట్లను గుర్తించారు. కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో మే 8 నాటి ఓటర్ల తుది జాబితాలో 18,21,980 మంది ఓటర్లు ఉండగా.. ప్రస్తుత ముసాయిదా జాబితా ప్రకారం 18,19,846 మంది (సర్వీసు ఓటర్లు మినహాయించి) ఉన్నారు. ఈ లెక్కన జిల్లాలో 2,134 మంది ఓటర్లు తగ్గారు. ఇక, ప్రతి నియోజకవర్గంలోనూ మహిళా ఓటర్లే అధికం. మొత్తం ఓటర్లలో పురుషులు 8,82,129 మంది ఉంటే, మహిళల సంఖ్య 9,28,543. అంటే 46,414 మంది మహిళలు అధికంగా ఉన్నారు. మృతులు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓట్లను తొలగించి, కొత్తవి నమోదు చేసుకున్నారు. ఇక, పోలింగ్‌కేంద్రాల సంఖ్య 2,141 చేరింది. వచ్చే సంవత్సరం జనవరి నాటికి 18 ఏళ్ల ప్రతి ఒక్కరూ నవంబరు 28లోపు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. అభ్యంతరాలూ తెలియజేయవచ్చు. యువతలో ఓటు ఓటు హక్కు నమోదుపై అవగాహన పెంచడానికి రెండవ శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ఆ రోజుల్లో బీఎల్‌వోలు ప్రతి కేంద్రంలో అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారు. తుది ఓటర్ల జాబితా వచ్చే జనవరి 6న ప్రకటిస్తారు.

నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలిలా..

నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
గూడూరు	1,18,828	1,25,807	34	2,44,669
సూళ్ళూరుపేట	1,17,923	1,24,357	20	2,42,300
వెంకటగిరి	1,18,961	1,24,769	4	2,43,734
చంద్రగిరి	1,52,872	1,61,970	59	3,14,901
తిరుపతి	1,49,854	1,52,644	33	3,02,531
శ్రీకాళహస్తి	1,19,598	1,28251	13	2,47,862
సత్యవేడు	1,04,093	1,10,745	11	2,14,849
మొత్తం	8,82,129	9,28,543	174	18,10,846

అభివృద్ధిలో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

- ఇన్‌చార్జి మంత్రి అనగాని పిలుపు ● సమీక్షలో అధికారులకంటే కూటమి నేతలే ఎక్కువ

చంద్రబాబు దార్శనిక పాలనలో జిల్లాను అభివృద్ధిపరంగా అగ్రస్థానంలో నిలుపుదామని అధికారులకు ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష జరిపారు. సుదీర్ఘంగా నిర్వహించిన ఈ సమావేశంలో కీలక శాఖలకు సంబంధించి లోతుగా ఆరా తీశారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ శుభం బన్సాల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, డీఆర్వో పెంచల కిశోర్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, సూళ్ళూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులతో పాటు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు (తిరుపతి), పులివర్తి నానీ (చంద్రగిరి), బొజ్జల సుధీర్‌రెడ్డి (శ్రీకాళహస్తి), పాశం సునీల్ కుమార్ (గూడూరు), కురుగొండ్ల రామకృష్ణ (వెంకటగిరి), ఎమ్మెల్సీ శ్రీకాంత్ సమావేశానికి హాజరయ్యారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి, సూళ్లూరుపేట, సత్యవేడు ఎమ్మెల్యేలు నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం హాజరుకాలేదు. ఈ సంగతి పక్కన పెడితే సమావేశంలో టీడీపీ తిరుపతి పార్లమెంటు కమిటీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు కూడా మంత్రి అధికారిక సమీక్షా సమావేశం ఆద్యంతం పాల్గొన్నారు. వీరితో పాటు ద్వితీయ శ్రేణి నాయకులు పెద్ద సంఖ్యలో సమావేశం హాలులోకి చేరుకున్నారు. కుర్చీలు సరిపోక చాలా మంది నిలబడ్డారు. జిల్లా, డివిజన్ స్థాయి అధికారుల కంటే కూటమి పార్టీల నేతలు, ఛోటా నాయకులు, వారి అనుచరులే ఎక్కువమంది కనిపించారు. వీరిని సమావేశంలో ఉండనివ్వాలా లేదా పంపేయాలా అన్నది తేల్చుకోలేక ఉన్నతాధికారులు సతమతమయ్యారు. ఏ నిర్ణయం తీసుకుంటే ఎలా ఉంటుందో.. అందునా మంత్రి తొలి సమీక్ష కావడంతో ఆయన ఎలా ప్రతిస్పందిస్తారో అధికారులు అంచనాకు రాలేకపోయారు. ఇలా అధికారిక పదవులూ లేకపోయినా సమావేశంలో పాల్గొనడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

ముక్కంటి ఆలయ ఈవోగా బాపిరెడ్డి



శ్రీకాళహస్తి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవోగా టి.బాపిరెడ్డిని నియమిస్తూ దేవదాయ శాఖ అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి ఆర్‌జేసీగా ఉన్న చంద్రశేఖర్ ఆజాద్ ముక్కంటి ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా వ్యవహరించారు. ఈ క్రమంలో రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న బాపిరెడ్డిని ఈవోగా బదిలీ చేస్తూ ఆదేశాల్లో పేర్కొన్నారు.

తిరుపతిలో బాలికా సంప్రదాయ పాఠశాల

- టీటీడీ భూ కేటాయింపునకు ప్రభుత్వ ఆమోదం

తిరుమల, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి): బాలికల కోసం తిరుపతిలో ఏర్పాటు చేయనున్న సంప్రదాయ పాఠశాలకు టీటీడీ భూమిని లీజుకు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కంచికామకోటి పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ఈ పాఠశాలకు అలిపిరి జూపార్క్ రోడ్డులో టీటీడీకి చెందిన ఐదెకరాలను కంచి పీఠం కోరింది. గతేడాది నవంబరులో జరిగిన టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో ఎకరాకి ఏడాదికి రూ.వెయ్యి చొప్పున 33 ఏళ్ల పాటు లీజు ప్రాతిపదికన కేటాయిస్తూ తీర్మానించింది. ఆమోదం కోసం ప్రభుత్వానికి టీటీడీ లేఖ పంపింది. ఈ తీర్మానాన్ని ఆమోదిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ పాఠశాలలో విష్ణు.. లలిత సహస్రనామాలు, మంత్రాలు, అష్టోత్తర శతనామావళి తదితరాలపై తరగతులు నిర్వహించనున్నారు.

ఉచిత సిలిండర్ల బుకింగ్ ప్రారంభం

- తొలిరోజు 30 వేలకుపైనే
- గురువారం నుంచి సిలిండర్ల డెలివరీ

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఉచిత గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు తొలిరోజైన మంగళవారం అనూహ్యమైన స్పందన లభించింది. తిరుపతి నగరంలో సాధారణ రోజుల్లో ఆన్‌లైన్ ద్వారా బుక్ అయ్యే సిలిండర్ల కంటే బుధవారం 25 నుంచి 30 శాతం అదనంగా బుక్ చేశారని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు చెప్పారు. నగరంలో అన్ని కంపెనీల గ్యాస్ ఏజెన్సీలు దాదాపు 13 వరకున్నాయి. కాగా, తమ వద్ద సాధారణ రోజుల్లో 350 నుంచి 400 సిలిండర్లు బుక్ అయ్యేవని.. మంగళవారం ఆన్‌లైన్ ద్వారా 610 బుక్ చేశారని శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ అధినేత నాదముని చెప్పారు. ఇలా ఒక్క తిరుపతిలోనే దాదాపు 6500 సిలిండర్లు బుక్ అయ్యాయి. జిల్లాలోని 62 ఏజెన్సీల్లో 30వేలకుపైగా బుక్ అయినట్లు అంచనా. ప్రస్తుతం బుక్ చేసిన ఉచిత సిలిండర్లను గురువారం నుంచి పంపిణీ చేయనున్నారు. కాగా, మూడింటిలో తొలి ఉచిత సిలిండర్ కోసం మంగళవారం నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేది వరకు బుక్ చేసుకోవచ్చు.

రేపు స్విమ్స్‌లో ఓపీ, ఓటీలకు సెలవు

తిరుపతి(వైద్యం), అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా స్విమ్స్ ఆస్పత్రిలో ఓపీ, ఓటీలకు గురువారం సెలవు ప్రకటిస్తున్నట్లు డైరెక్టర్ ఆర్వీకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసర వైద్య సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.



నడకదారిలో ఈసుర్లు

అలిపిరి నడకమార్గంలో మంగళవారం రాత్రి భారీగా ఈసుర్లు వచ్చాయి. మోకాళ్లమిట్టకు సమీపంలో లైట్ల చుట్టూ భారీగా చేరాయి. దీంతో నడక దారిన వెళుతున్న భక్తులు ఇబ్బంది పడ్డారు. చెవులు, కళ్లల్లో పడతామోనని భయంతో నడకమార్గంలో కాకుండా రోడ్డుపైనే నడిచారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి









వెరైటీగా..

వివిధ ఆకృతులు, దేవతామూర్తుల బొమ్మలతో, చూడగానే ఆకర్షించేలా మట్టి ప్రమిదలు వచ్చాయి. దీపావళి సందర్భంగా ఇలాంటి వెరైటీ ప్రమిదలను తిరుపతిలో విక్రయిస్తున్నారు.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి



పారిశ్రామికాభివృద్ధిలో భాగస్వాములుకండి

- శ్రీసిటీలో పరిశ్రమల ప్రతినిధుల సమావేశంలో మంత్రి భరత్ పిలుపు

శ్రీసిటీ, అక్టోబరు 29: నూతన పారిశ్రామిక విధానంతో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రగామి పెట్టుబడుల కేంద్రంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంలో భాగస్వాములు కావాలంటూ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పరిశ్రమల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఎస్.యువరాజ్‌తో కలిసి మంత్రి మంగళవారం శ్రీసిటీలో పర్యటించారు. తన పర్యటనలో భాగంగా ఇక్కడి పరిశ్రమల సీఈవోలు ఇతర ఉన్నతాధికారులతో సమావేశమైన మంత్రి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పారిశ్రామిక విధానం 4.0ను వారికి వివరించారు.



శ్రీసిటీలో పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమైన మంత్రి

సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... నూతన పారిశ్రామిక విధానం ద్వారా రాబోయే ఐదేళ్లలో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులను, 10 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా కార్యాచరణను అమలు చేస్తామన్నారు. ఈ విధానంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), ఎలక్ట్రానిక్స్, ఆహార శుద్ధి, పర్యావరణ హరిత శక్తి, ప్రైవేట్ పారిశ్రామిక పార్కులపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. సుస్థిర పారిశ్రామికాభివృద్ధిని పెపొందించుకుంటూ ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించే ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. సమావేశానికి హాజరైన వివిధ పరిశ్రమల ప్రతినిధులు నూతన పారిశ్రామిక విధానాన్ని హర్షించారు. ముఖ్యంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ప్రశంసించారు. ఎంఎస్ఎంఈలు, ఎలక్ట్రానిక్స్ రంగాలకు ఉదేదశించిన ప్రోత్సహకాలను అభినందిస్తూ, పెండింగ్‌లో ఉన్న ప్రోత్సహకాలను ప్రభుత్వం త్వరగా రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరారు. అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల అవసరాలకనుగుణంగా వృత్తి, శిక్షణ కార్యక్రమాలలో పెట్టుబడులను పెంచాలని సూచించారు. శ్రీసిటీలో పారిశ్రామికవర్గానికి నూతన పారిశ్రామిక విధానం, దాని ముఖ్య అంశాలను వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినందుకు శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ ఎస్‌డీసీగా వరకుమార్

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా ల్యాండ్ ప్రొటక్షన్ సెల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా వరకుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని కేఆర్ఆర్‌సీ విభాగంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వస్తున్నారు. జిల్లా ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ ఎస్‌డీసీగా ఉన్న రామ్‌మోహన్ తిరుపతి ఆర్డీవోగా బదిలీపై వెళ్లారు. అయితే జిల్లా ప్రొటోకాల్, వీసీఐసీ, జీఎన్ఎస్ఎస్ వంటి పోస్టులకు ఇంకా ఎవరినీ నియమించలేదు.

వైభవంగా కల్యాణ వెంకన్న పవిత్ర సమర్పణ



చంద్రగిరి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రెండోవ రోజైన మంగళవారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం, తోమాల సేవ, కొలువు పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయనం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. పాలు, పెరుగు, తేనే, చందనం, కొబ్బరినీళ్ళతో విశేషంగా అభిషేకం చేశారు. మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించి తిరుచ్చిపై మాడ వీధుల్లో ఊరేగించారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, అనంభట్టు ధనశేఖర్, అర్చకులు బాలాజీరంగాచార్యులు, పార్థసారథి, శేషాచార్యులు నారాయణాచార్యులు, జమేధర్ చిరంజీవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



చెంచయ్య మృతదేహానికి రీపోస్టుమార్టం!

- తిరుపతి జిల్లా వైసీపీ కార్యకర్త మృతిపై హైకోర్టు ఆదేశం
- ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ తీయించాలని నిర్దేశం

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా, పెళ్లకూరు మండలం, వడ్డిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త బండి చెంచయ్య మృతదేహానికి రీపోస్టుమార్టం నిర్వహించి, ఆ నివేదికను తమ ముందు ఉంచాలని హైకోర్టు ఆదేశించింది. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(సిమ్స్) ఆస్పత్రి వైద్యుల బృందంతో రీపోస్టుమార్టం చేయించాలని, ఆ ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయించాలని, మృతుడి భార్య, రక్తసంబంధీకులను మాత్రమే లోనికి అనుమతించాలని ఆ జిల్లా ఎస్పీ, పెళ్లకూరు రాణా సీఐలకు సూచించింది. ఈ వ్యవహారంలో ఇతరులు ఎవరూ జోక్యం చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ ప్రక్రియను పది రోజుల్లో పూర్తి చేయాలని నిర్దేశించింది. తన భర్త మృతిపట్ల అనుమానాలున్నాయని, రీపోస్టుమార్టం నిర్వహించాలని స్వయంగా మృతుడి భార్య కోరుతున్నందున నివృత్తి చేసేందుకే ఈ ఉత్తర్వులు ఇస్తున్నామని పేర్కొంది. రీపోస్టుమార్టం నిర్వహణ వల్ల ఎవరికీ అన్యాయం జరగబోదని, అనుమానాలు తొలగిపోతాయని తెలిపింది. విచారణను పది రోజులకు వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. చెంచయ్య మృతదేహానికి రీపోస్టుమార్టం నిర్వహించేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ చెంచయ్య భార్య ప్రమీలమ్మ వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. తన భర్తను ప్రత్యర్థులు హత్య చేశారని, చెట్టుకు ఉరివేసుకొని మరణించినట్లు చిత్రీకరించారని ప్రమీలమ్మ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. చెంచయ్యను ప్రత్యర్థులు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారన్నారు. మృతుడి ఒంటిపై యాసిడ్ గాయాలు ఉన్నాయని తెలిపారు. వాస్తవాలను వెలికితీసేందుకు స్విమ్స్ వైద్యబృందం తో రీపోస్టుమార్టం చేయించాలని కోరారు. పోలీసుల తరఫున ప్రభుత్వ న్యాయవాది కేఎం కృష్ణారెడ్డి స్పందిస్తూ.. గ్రామంలో రెండు వర్గాలున్నాయని, ఘటనకు రెండు రోజుల ముందు ఇరువర్గాల మధ్య గొడవ జరిగిందని తెలిపారు. చెంచయ్య మరణాన్ని రాజకీయంగా వాడుకొనేందుకు ప్రయత్నించారని, మొదట పరిశీలించినప్పుడు మృతుడి శరీరంపై ఎలాంటి గాయాలూ లేవని పేర్కొన్నారు. ఏ కారణంతో మృతిచెందారో తెలియాలంటే పోస్టుమార్టం రిపోర్టు రావాల్సి ఉందన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న బాలల కమిషన్ చైర్మన్ అప్పారావు

బాలలపట్ల నేరాలను కట్టడి చేయాలి

- సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి
- ఏపీ ఎస్‌సీపీసీఆర్ చైర్మన్ అప్పారావు

తిరుపతి విద్య, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): బాలలపై జరుగుతున్న నేరాలను కట్టడి చేయడానికి ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని బాలల హక్కుల కమిషన్ (ఏపీ ఎస్‌సీపీసీఆర్) చైర్మన్ అప్పారావు పిలుపునిచ్చారు. బాలల హక్కుల కమిషన్ నేతృత్వంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ (సీఐఎఫ్) ఆధ్వర్యంలో బాలలపట్ల జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, వేధింపులు, సైబర్ నేరాలపై తిరుపతిలో మంగళవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, ముఖ్యంగా బాలలను లక్ష్యంగా చేసుకుని అసాంఘిక శక్తులు పేట్రేగిపోతున్నాయన్నారు. అనేక సైబర్ నేరాలతోపాటు కొందరు బాలలైతే ఏకంగా సెక్సువల్ దోపిడీకి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకొందరు బాలలను మభ్యపెట్టి, భయపెట్టి గంజాయి తదితర మాదక ద్రవ్యాలకు అలవాటుచేసి వారిని రవాణాకు కూడా వినియోగించుకుంటున్నారంటూ ఇటీవల వెలుగుచూసిన కొన్ని సంఘటనలతో వివరించారు. వీటన్నింటినీ అరికట్టాలంటే బాలలందరికీ సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించాలన్నారు. కమిషన్ సభ్యుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. బాలలపై సైబర్ నేరాలు నిత్యకృత్యమైపోయాయన్నారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి భయపెట్టడం, బెదిరించడం లాంటివి నిత్యం వినాల్సి వస్తోందన్నారు. వీటిని తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు సోషల్ మీడియాపట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని, పటిష్టమైన పాస్‌వర్డ్ పెట్టుకోవాలన్నారు. ఆడపిల్లలు తమ ఫొటోలను సోషల్ మీడియాలో పెట్టొద్దని సూచించారు. మొబైల్, ట్యాబ్‌లతో తమ పని అయిపోగానే నెట్ ఆఫ్ చేసేయాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలు, బెదిరింపులకు గురైతే భయపడకుండా టోల్‌ఫ్రీ నంబర్ 1930కి ఫోన్‌చేసి ఫిర్యాదుచేస్తే తక్షణం తగిన రక్షణ లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐఎఫ్ మేనేజర్ గౌరి, కోఆర్డినేటర్ కొడప్ప, సభ్యులు సుబ్రత్‌కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ తమీమ్ అహ్మద్, రాయలసీమ, నెల్లూరు జిల్లాల బాలల సంక్షేమ సమితి అధ్యక్షులు, మిషన్ వాత్సల్య అధికారులు అధికారులు, జిల్లా సైబర్ నేరాల పర్యవేక్షణ పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

తిరుపతి(క్రీడలు), అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): తిరుపతి గ్రామీణ మండలంలోని మంగళం ట్రెండ్స్ పాఠశాల మైదానంలో మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బేస్‌బాల్ అండర్ 14, 17 విభాగాల మధ్య పోటీలు నిర్వహించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి 208 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను (అండర్ 14, 17 విభాగాలకు 16మంది చొప్పున) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం కేశవుల నాయుడు క్రీడాకారులను అభినందించారు. గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 9, 10, 11 తేదీల్లో మంగళం ట్రెండ్స్ పాఠశాలలో జరిగే అండర్ 14 విభాగం, గుంటూరు జిల్లా యనమదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే అండర్ 17 విభాగం పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎస్.బాబు, కృష్ణ, నూరుద్దీన్, ఎస్.ఎస్.నాయుడు, సురేష్, జయశంకర్, రామకృష్ణ, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

8 నుంచీ ఎస్వీయూలో యువ తరంగ్

- పోస్టర్లు ఆవిష్కరించిన మంత్రి అనగాని



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎస్వీయూనివర్సిటీలో నవంబరు 8వ తేది నుంచి యువ తరంగ్-2024 కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు చేపట్టే ఈ కార్యక్రమాన్ని వర్సిటీ కల్చరల్ అఫైర్స్ విభాగం నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన పోస్టర్లను రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం ఆవిష్కరించారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడా సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కల్చరల్ అఫైర్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి యూరప్‌లో శ్రీనివాస కల్యాణాలు



కల్యాణం వివరాల క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న టీటీడీ ఈవో శ్యామలరావు,సూర్య ప్రకాష్ వెలగా, కృష్ణ జవాజీ

తిరుమల, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ఆధ్వర్యంలో నవంబరు, డిసెంబరు నెలల్లో యూకే, ఐర్లాండ్, యూరప్‌ల్లో ఎనిమిది దేశాల్లోని 13 నగరాల్లో శ్రీనివాస కల్యాణం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సూర్య ప్రకాష్ వెలగా, కృష్ణ జవాజీలు మంగళవారం టీటీడీ ఈవో శ్యామలరావును తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. టీటీడీ సహకారంతో స్థానిక స్వచ్ఛంద, సాంస్కృతిక సంస్థలతో కలిసి నవంబరు 9 నుంచి డిసెంబరు 21 వరకు ఏపీ ఎన్ఆర్‌టీ శ్రీనివాస కల్యాణం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఈవోకు తెలిపారు. ఈ తిరు కల్యాణ కార్యక్రమాల్లో టీటీడీ వేదపండితులు వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించనున్నారు. నవంబరు9న బెల్ఫాస్ట్(ఐర్లాండ్), 10న డబ్లిన్(ఐర్లాండ్), యూకేలో 16న బేసింగ్‌స్టోక్(యూకే), 17న ఐండోహోవెన్(నెదర్లాండ్స్), 23న హాంబర్గ్(జర్మనీ), 24న పారిస్(ఫ్రాన్స్), 30న వార్సా(పోలాండ్), డిసెంబరు1న స్టాక్‌హోం(స్వీడన్), 7న మిల్టన్‌కీన్స్(యూకే), 8న గ్లౌసెస్టర్(యూకే), 14న ఫ్రాంక్‌ఫర్ట్(జర్మనీ), 15న బెర్లిన్(జర్మనీ), 21న జ్యూరిచ్(స్విట్జర్లాండ్)లో కల్యాణం నిర్వహించనున్నారు.

భక్తులకు టీటీడీ ఈవో దీపావళి శుభాకాంక్షలు

శ్రీవారి భక్తులకు టీటీడీ ఈవో శ్యామలరావు మంగళవారం ఒక ప్రకటనలో దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

ఏమార్చి.. నగలు కాజేసి!

- ఇద్దరు నిందితుల అరెస్టు
- రూ.3.6 లక్షల విలువైన బంగారు నగలు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రజలను ఏమార్చి, బ్యాగుల్లోని బంగారు నగలు, సెల్‌ఫోన్లు అపహరించే ఇద్దరు నిందితులను తిరుపతి క్రైం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. డీఎస్పీ రమణకుమార్ తెలిపిన ప్రకారం.. కృష్ణా జిల్లా గుడివాడ మండలానికి చెందిన వేముల శివకుమార్ వృత్తి రీత్యా తిరుపతి రూరల్ మండలం తనపల్లి వద్ద ఉంటున్నాడు. ఇతడితో పాటు వేములపల్లి దుర్గ ఉంటోంది. ఈజీ మనీ కోసం వీరు దొంగతనాలకు అలవాటు పడ్డారు. వారి సహచరులు దుర్గాప్రసాద్, జగదీష్‌తో కలసి గుడివాడ, భీమవరం, ఆకివీడు, నిడదవోలు, కొవ్వూరు తదితర ప్రాంతాల్లో 30కి పైగా ఇంటి దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ కేసుల్లో జైలుకు వెళ్లొచ్చారు. ఇందులో దుర్గ పాత్ర కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దేవాలయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల వద్ద విలువైన బంగారు నగలు, సెల్‌ఫోన్లను వారి బ్యాగుల నుంచి దొంగిలించి పారిపోవడంలో ఆరితేరిన వారుగా పోలీసులు గుర్తించారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో జరిగిన దొంగతనం కేసుల్లో దర్యాప్తు జరిపిన క్రైం పోలీసులు వీరికోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం అలిపిరి బస్టాండు వద్ద ఇద్దరు నిందితులు ఉండగా క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3.60 లక్షల విలువైన బంగారు నగలు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి వారిని రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ రమణకుమార్ చెప్పారు. ఈ కేసులో ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, సిబ్బందికి రివార్డుల కోసం ప్రతిపాదనలు పంపుతున్నట్లు చెప్పారు.

1 నుంచి ఏపీఆర్‌సెట్ రెండో దశ అడ్మిషన్లు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నవంబరు 1వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీఆర్‌సెట్) రెండో దశ అడ్మిషన్లు చేపట్టనున్నారు. 2,566 సీట్లకుగాను, తొలి దశలో 2005 సీట్లు భర్తీ చేశారు. మిగిలిన సీట్లను రెండో దశలో భర్తీ చేయనున్నారు. సమగ్ర సమాచారం కోసం.. సెట్స్‌ఏపీసీహెచ్‌డీ.ఏపీ.జీవోవీ వెబ్‌సైట్ చూడాలని ఏపీఆర్‌సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లు సూచించారు.

ఎస్వీబీసీకి రూ.54.47 లక్షల విరాళం

తిరుమల, అక్టోబరు29(ఆంధ్రజ్యోతి): టీటీడీ ఎస్వీబీసీ (శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్) ట్రస్టుకు మంగళవారం రూ.54.47 లక్షలు విరాళంగా అందింది. యూనియన్ బ్యాంక్ ఎండీ మణిమేఖలై ఈ విరాళం చెక్‌ను తిరుమలలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈమొత్తాన్ని ఎస్వీబీసీ ట్రస్టుకు వినియోగించాలని కోరారు. జోనల్ హెడ్ భాస్కర్‌రావు, రిజినల్ హెడ్ రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.



విరాళాన్ని అందజేస్తున్న మణిమేఖలై

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

సూళ్లూరుపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నత కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. మంగళవారం చెంగాళమ్మ ఆలయ ఎదురుగా ఉన్న ప్రదేశంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పొదుపు సంఘాల ద్వారా రుణాలు అందిస్తుందని, ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి టి.సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.రమేష్, ఏజీ కిషోర్, బీసీ సెల్ నాయకులు చిట్టేటి పెరుమాల్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సాగరమాల భూములపై సమీక్ష

కోట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నెల్లూరుపల్లి కొత్తపాళెం సచివాలయంలో మంగళవారం సాగరమాల భూములపై రెవెన్యూ అధికారులు సమీక్ష నిర్వహించారు. కోట, వాకాడు తహసీల్దార్లు జయజయరావు, రామయ్య మాట్లాడుతూ సాగరమాల రోడ్డు పనుల్లో భూములు కోల్పోయే ప్రతి రైతుకూ పరిహారం అందిస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేక సర్వేలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సమావేశంలో నీటి అగ్రహారం, నెల్లూరుపల్లి, కొత్తపాళెం గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

నెల్లూరు బ్రాంచ్, 16/3, ఆర్ ఆర్ వీధి, సర్తకి ప్లాజా ఎదురుగా, ట్రంక్ రోడ్డు, నెల్లూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524001. ఫోన్. 0861-2328559, E-Mail : iob0064@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు **తేది:23-10-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.26,99,04,783/-** (అక్షరాల ఇరవై ఆరు కోట్ల తొంభై తొమ్మిది లక్షల నాలుగు వేల ఏడు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి వారిచే **స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలాగే" "ఏది ఎలా వుంటే అలాగే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.04-12-2024**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) **క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము.** ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ **https://ebkray.in/eauction-psb/bidder-registration** నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: మెస్సర్స్ ప్రియదర్శిని ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ: శ్రీ పందిళ్ళపల్లి వెంకట శ్రీనాథ రెడ్డి, రిజిష్టర్డు చిరునామా : బుజ బుజ నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524004. **తనఖాదారులు/హామీదారులు :** 1. శ్రీ పందిళ్ళపల్లి వెంకట శ్రీనాథ రెడ్డి, తండ్రి : పి. సింగారెడ్డి, నివాసం : నెం.10, ఆర్‌టిసి కాలనీ, బుజ బుజ నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524004. 2. శ్రీ అపులపల్లి మనోహర్ రెడ్డి, తండ్రి : ఎ. రామిరెడ్డి, నివాసం: 25-10-610, చైతన్యపురి కాలనీ, వేదాయపాలెం, నెల్లూరు - 524004 మరియు 3. శ్రీమతి పందిళ్ళపల్లి గిరిజ, భర్త : లేటు శ్రీ పందిళ్ళపల్లి వి. సుబ్బారెడ్డి, నివాసం : నెం.10, ఆర్‌టిసి కాలనీ, బుజ బుజ నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - 524004.

NPA తేది.12.06.2023 — డిమాండ్ నోటీసు తేది : **13.02.2024**

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : **తేది.31.01.2024 నాటికి రూ.24,76,28,344.04/-** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: **27-08-2024**

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: **తేది.26.07.2024 నాటికి రూ.26,47,82,519.33/-** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తుల వివరములు:

ఆస్తి నెం.1: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు రూరల్ మండలం, కనపర్తిపాడు గ్రామం, దిగువ తెలిపిన ఐటమ్‌ల సంబంధిత సర్వే నెం.26/2-ఎ2, 27, 28 & 30, వద్ద మొత్తం 1,44,135.20 చ॥గ॥లు లేదా 29.78 ఎకరాలు లేదా 12.0515 హెక్టార్లు విస్తీర్ణంలో కాలేజ్ భవనములతో గల భూమి యావత్తు ఆస్తి మెస్సర్స్ ప్రియదర్శిని ఎడ్యుకేషనల్ సొసైటీ పేరున కలదు.

ఐటమ్ నెం.1 : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, కనుపర్తిపాడు గ్రామం మరియు పంచాయితీ, పట్టా నెం.343, సర్వే నెం.27 వద్ద 67953.6 చ॥గ॥లు లేదా ఎ.14.04 సెంట్లు లేదా 5.686 హెక్టార్లు (మొత్తం ఎ.21.15 సెంట్ల విస్తీర్ణంలో) విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి మెస్సర్స్ ప్రియదర్శిని ఎడ్యుకేషనల్ సొసైటీ పేరున కలదు. **హద్దులు : తూర్పు :** పోరంబోకు గుంట కొంతమేర మరియు హరిజనవాడ, **దక్షిణం :** భాస్కర్ రెడ్డి గారి భూమి కొంతమేర మరియు ప్రభుత్వ భూమి కొంతమేర, **పడమర :** సర్వే నెం.27 భూమి కొంతమేర మరియు సర్వే నెం.25-1 భూమి కొంతమేర, **ఉత్తరం :** మాచినేని అరుణకుమారి మరియు ఇతరుల నుండి కొనుగోలు చేసిన భూమి.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.14.04 సెంట్లు గల భూమి మరియు భవనం అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

ఐటమ్ నెం.2 : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, కనుపర్తిపాడు గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.26/2-ఎ2, 27, 28 మరియు 30 వద్ద 76181.6 చ॥గ॥లు లేదా ఎ.15.74 సెంట్లు లేదా 6.37 హెక్టార్లు విస్తీర్ణంలో కాలేజ్ మరియు భవనములతో కూడిన భూమి యావత్తు ఆస్తి మెస్సర్స్ ప్రియదర్శిని ఎడ్యుకేషనల్ సొసైటీ పేరున కలదు. **హద్దులు : తూర్పు :** హరిజనవాడ కాలనీ, **దక్షిణం :** గుమ్మం బాపన్న గుప్తారావు మరియు ఇతరుల నుండి కొనుగోలు చేసిన యావత్తు భూమి, **పడమర :** తిప్పరాజు సత్యం గారి భూమి కొంతమేర మరియు శివకుమార్ రెడ్డి గారి భూమి కొంతమేర, **ఉత్తరం :** బిరుదవోలు రమణరెడ్డి, వాయుగుండ్ల మహాలక్ష్మమ్మ మరియు చెముడుగుంట వెంకట సుబ్బయ్య గార్ల భూమి.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.15.74 సెంట్లు గల భూమి మరియు భవనం అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

పైన తెలిపిన ఐటమ్ 1 మరియు ఐటమ్ 2ల రెండూ హద్దులలోని విస్తీర్ణం ఎ.29.78 సెంట్లు, అందు గల కాలేజ్ భూమి మరియు భవనములు అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

రిజర్వుధర: రూ.75,80,81,000/- — ధరావత్తు ధర : రూ.7,58,08,100/- — బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,00,000/-

ఆస్తి నెం.2: ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా), తడ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, దిగువ తెలిపిన ఐటమ్‌ల సంబంధిత సర్వే నెం.లు వద్ద మొత్తం 25.52 ఎకరాలు (10.3278 హెక్టార్లు) - (డాక్యుమెంట్ ప్రకారం ఎ.25.405 సెంట్లు) విస్తీర్ణంలో కాలేజ్ భవనములతో గల భూమి యావత్తు ఆస్తి మెస్సర్స్ ప్రియదర్శిని ఎడ్యుకేషనల్ సొసైటీ పేరున కలదు.

ఐటమ్ నెం.1 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.110, సర్వే నెం.41/1సి లోని ఎ.0.14 సెంట్లు, దీనిలో ఎ.0.06 సెంట్లు, సర్వే నెం.41/9బి లోని ఎ.0.20 సెంట్లు, సర్వే నెం.41/11ఎ లోని ఎ.0.28 సెంట్లు, సర్వే నెం.41/10 లోని ఎ.0.01 సెంట్లు మరియు సర్వే నెం.40-జె లోని ఎ.0.50 సెంట్లు, మొత్తం ఎ.1.05 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.05 సెంట్ల గల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.2 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.161 IB 13, సర్వే నెం.41/10 లోని ఎ.0.01 సెంట్లు, సర్వే నెం.41/11బి లోని ఎ.0.13 సెంట్లు, సర్వే నెం.41/1బి లోని ఎ.0.25 సెంట్లు, దీని మొత్తంలో ఎ.0.23 సెంట్లు, సర్వే నెం.41/2బి లోని ఎ.0.04 సెంట్లు మరియు సర్వే నెం.40-13 లోని ఎ.0.63 సెంట్లు, మొత్తం ఎ.1.44 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.44 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.3 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.62, సర్వే నెం.41/6బి లోని ఎ.0.43 సెంట్లు మరియు సర్వే నెం.40/1 లోని ఎ.0.64 సెంట్లు, మొత్తం ఎ.1.07 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.07 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.4 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, సర్వే నెం.41/1 లోని ఎ.0.01 సెంట్లు మరియు సర్వే నెం.41-3బి లోని ఎ.0.40 సెంట్లు, సర్వే నెం.41-5బి లోని ఎ.0.19 సెంట్లు, సర్వే నెం.41-7సి లోని ఎ.0.06 సెంట్లు, సర్వే నెం.41-10 లోని ఎ.0.00.1/2 సెంట్లు, సర్వే నెం.41-12బి లోని ఎ.0.08 సెంట్లు మరియు సర్వే నెం.29-3 లోని ఎ.0.98 సెంట్లు, మొత్తం ఎ.1.72.1/2 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.72.1/2 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.5: ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.46, సర్వే నెం.40/డి లోని ఎ.0.99 సెంట్లు, సర్వే నెం.41-1J లోని ఎ.0.26 సెంట్ల మొత్తంలో ఎ.0.11 సెంట్లు, మొత్తం ఎ.1.10 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.10 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.6 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, సర్వే నెం.41/4డి లోని ఎ.0.57 సెంట్లు, సర్వే నెం.41-10 లోని ఎ.0.00.1/2 సెంట్లు, మొత్తం ఎ.0.57.1/2 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.57.1/2 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.7 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.35, సర్వే నెం.41/4బి లోని ఎ.0.24 సెంట్లు మరియు సర్వే నెం.41/1డి లోని ఎ.0.11 సెంట్లు, మొత్తం ఎ.0.35 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.35 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.8 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.62, సర్వే నెం.40/ఎ లోని ఎ.2.44 సెంట్లు, సర్వే నెం.41/1ఇపి లోని ఎ.0.15 సెంట్ల మొత్తంలో ఎ.0.11 సెంట్లు మరియు సర్వే నెం.41/3ఎ లోని ఎ.0.20 సెంట్లు, మొత్తం ఎ.2.75 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.2.75 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.9 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.56, సర్వే నెం.40/హెచ్ లోని ఎ.0.49 సెంట్లు, సర్వే నెం.41-9సి లోని ఎ.0.49 సెంట్లు మరియు సర్వే నెం.41/11 లోని ఎ.0.16 సెంట్ల మొత్తంలో ఎ.0.06 సెంట్లు, మొత్తం ఎ.1.04 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.04 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.10 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.74, సర్వే నెం.40/జి లోని ఎ.0.60 సెంట్లు, సర్వే నెం.41-1డి లోని ఎ.0.15 సెంట్ల మొత్తంలో ఎ.0.11 సెంట్లు మరియు సర్వే నెం.41-4సి లోని ఎ.0.24 సెంట్లు, మొత్తం ఎ.0.95 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.95 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.11 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.38, సర్వే నెం.41/2ఎ లోని ఎ.0.25 సెంట్లు, సర్వే నెం.41-6ఎ లోని ఎ.0.19 సెంట్లు మరియు సర్వే నెం.40-1 లోని ఎ.0.64 సెంట్లు, మొత్తం ఎ.1.08 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.08 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.12 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.39, సర్వే నెం.40-సి లోని ఎ.0.12 సెంట్లు, సర్వే నెం.41-1హెచ్ లోని ఎ.0.03 సెంట్లు, సర్వే నెం.41-9ఇ లోని ఎ.0.06 సెంట్లు మరియు సర్వే నెం.41-11 లోని ఎ.0.07 సెంట్లు, మొత్తం ఎ.0.28 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.28 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.13 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, సర్వే నెం.40-ఇ లోని ఎ.0.25 సెంట్లు, సర్వే నెం.41-1ఇ లోని ఎ.0.08 సెంట్ల మొత్తంలో ఎ.0.03 సెంట్లు, సర్వే నెం.41-9డి లోని ఎ.0.08 సెంట్లు మరియు సర్వే నెం.41/11బి లోని ఎ.0.13 సెంట్లు, మొత్తం ఎ.0.49 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.49 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.14 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, సర్వే నెం.40-ఎఫ్ లోని ఎ.0.49 సెంట్లు, సర్వే నెం.41-1ఎఫ్ లోని ఎ.0.13 సెంట్ల మొత్తంలో ఎ.0.05 సెంట్లు, సర్వే నెం.41-9ఎ లోని ఎ.0.52 సెంట్లు, సర్వే నెం.41-11సి లోని ఎ.0.08 సెంట్లు మరియు సర్వే నెం.29-2 లోని ఎ.0.29 సెంట్లు, మొత్తం ఎ.1.43 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.43 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.15 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, సర్వే నెం.40-బి లోని ఎ.0.12 సెంట్లు, సర్వే నెం.41-1జి లోని ఎ.0.03 సెంట్ల మొత్తంలో ఎ.0.02 సెంట్లు, సర్వే నెం.41-9ఎఫ్ లోని ఎ.0.05 సెంట్లు, మొత్తం ఎ.0.19 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.19 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.16 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, సర్వే నెం.41/3ఎ లోని ఎ.0.20 సెంట్లు, సర్వే నెం.41-10 లోని ఎ.0.01 సెంట్లు మరియు సర్వే నెం.29-5 లోని ఎ.1.24 సెంట్లు, మొత్తం ఎ.1.45 సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.1.45 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.17 : ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.39, 41/4ఎ లోని ఎ.0.25 సెంట్ల మొత్తంలో ఎ.0.24 సెంట్ల అవిభాజ్యపు విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.24 సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.18: ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, పట్టా నెం.ఎస్-63, సర్వే నెం.38-2బి1 లోని ఎ.0.65 ½ సెంట్లు, సర్వే నెం.41-12ఎ లోని ఎ.0.04 ¼ సెంట్లు, సర్వే నెం.41-7ఎ లోని ఎ.0.03 సెంట్లు, సర్వే నెం.41-13ఎ లోని ఎ.0.07 ½ సెంట్లు, సర్వే నెం.41-15ఎ లోని ఎ.0.19 ½ సెంట్లు, సర్వే నెం.38-1ఎ లోని ఎ.3.03 సెంట్లు మరియు సర్వే నెం.41-14ఎ లోని ఎ.0.07 సెంట్లు, మొత్తం ఎ.4.09 ¾ సెంట్లు విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.4.09 ¾ సెంట్ల భూమి మరియు భవనం.

ఐటమ్ నెం.19: ప్రస్తుతం తిరుపతి జిల్లా (పూర్వపు నెల్లూరు జిల్లా) సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, తడ రెవెన్యూ మండలం, గ్రద్దగుంట గ్రామ పంచాయితీ, అక్కంపేట గ్రామం, సర్వే నెం.41-13బి లోని ఎ.0.07 ½ సెంట్లు, సర్వే నెం.41-15బి లోని ఎ.0.19 ½ సెంట్లు, సర్వే నెం.38-2బి2 లోని ఎ.0.65 ½ సెంట్లు, సర్వే నెం.41-12బి లోని ఎ.0.04 ¼ సెంట్లు, సర్వే నెం.41-7బి లోని ఎ.0.03 సెంట్లు, సర్వే నెం.38-1బి లోని ఎ.3.03 సెంట్లు మరియు సర్వే నెం.41-14బి లోని ఎ.0.07 సెంట్లు, మొత్తం ఎ.4.09 ¾ సెంట్ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫుల్, **దక్షిణం :** ఫుల్, **పడమర :** ఫుల్, **ఉత్తరం :** ఫుల్.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.4.09 ¾ సెంట్ల భూమి మరియు భవనం.

రిజర్వుధర: రూ.24,94,95,000/- — ధరావత్తు ధర : రూ.2,49,49,500/- — బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,00,000/-

ఆస్తి నెం.3: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, బుజ బుజ నెల్లూరు గ్రామ పంచాయితీ, పట్టా నెం.4 &54, ఎస్.నెం.47/2 & 46/4 లోని మొత్తం 6195.19 చ॥గ॥లు లేదా ఎ.1.28 సెంట్లు విస్తీర్ణంలో కాలేజ్ భవనములతో గల భూమి యావత్తు ఆస్తి పందిళ్లపల్లి వెంకట శ్రీనాథ రెడ్డి గారి పేరున కలదు.

ఎ) ఐటమ్-1: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, బుజ బుజ నెల్లూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, పట్టా నెం.4, ఎస్.నెం.47/2 లోని 3775.20 చ॥గ॥లు లేదా ఎ.0.78 సెంట్లు లేదా 0.315 హెక్టార్లు విస్తీర్ణం గల కాలేజ్ భూమి మరియు భవనం యావత్తు ఆస్తి పందిళ్లపల్లి వెంకట శ్రీనాథ రెడ్డి గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** రామ మోహన్ రెడ్డి గారి భూమి, **దక్షిణం :** కాలువ, **పడమర :** కాలువ, **ఉత్తరం :** పైన తెలిపిన భూమి యజమానికి పొదమేకల రమణమ్మ గారు అమ్మిన భూమి.

పైన తెలిపిన హద్దులలోని కాలేజ్ భవనంతో గల భూమి విస్తీర్ణం 3775.20 చ॥గ॥లు (ఎ.0.78 సెంట్లు లేదా 0.315 హెక్టార్లు) అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

బి) ఐటమ్-2: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, బుజ బుజ నెల్లూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, కొత్త పట్టా నెం.54, కొత్త సర్వే నెం. 46/4, పాత పట్టా నెం.21, పాత సర్వే నెం.61/4 లోని 2419.99 చ॥గ॥లు లేదా ఎ.0.50 సెంట్లు లేదా 0.202 హెక్టార్లు (మొత్తం ఎ.0.70 సెంట్ల విస్తీర్ణంలో) విస్తీర్ణం గల కాలేజ్ భూమి మరియు భవనం యావత్తు ఆస్తి పందిళ్లపల్లి వెంకట శ్రీనాథ రెడ్డి గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** ఇదే సర్వే నెంబర్ 46/4 లోని మిగిలిన భూమి, **దక్షిణం :** రామమోహన్ రెడ్డి గారి భూమి మరియు తాటిపర్తి పుల్లమ్మ గారి నుండి కొనుగోలు చేసిన భూమి, **పడమర :** కాలువ, **ఉత్తరం :** నూనె మల్లికార్జునరావు గారి భూమి.

పైన తెలిపిన హద్దులలోని కాలేజ్ భూమి మరియు భవనంతో గల విస్తీర్ణం 2419.99 చ॥గ॥లు లేదా ఎ.0.50 సెంట్లు లేదా 0.202 హెక్టార్లు అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

రిజర్వుధర: రూ.6,43,43,000/- — ధరావత్తు ధర : రూ.64,43,000/- — బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,00,000/-

* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విజయవంతమైనచో టిడిఎస్ @ 1% వసూలు చేయబడును.

వేలం తేది మరియు సమయం: తేది.04-12-2024, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://ebkray.in/eauction-psb/bidder-registration ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 నిమిషాలకు ఒక సారి ఆటోమేటిక్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://ebkray.in/eauction-psb/bidder-registration పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **03-12-2024, సాయంత్రం 5.00** గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.29-10-2024 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:29-10-2024 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.03-12-2024, సా॥ 5.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రాపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https://ebkray.in/eauction-psb/bidder-registration, (2) www.psballiance.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు: బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్, సర్తకి ప్లాజా ఎదురుగా, ఆర్ ఆర్ వీధి, నెల్లూరు - 524001. ఫోన్: 0861-2328559, మొబైల్ నెం.: 8925950064 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s PSB Alliance, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: psba@psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 28-10-2024, ప్రదేశం : నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

అభివృద్ధి దిశగా సూళ్లూరుపేట: విజయశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి దిశగా సూళ్లూరుపేట నియోజకవర్గం పయనిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్ పర్సన్ కటకం దీపిక అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ తీరు కారణంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సమష్టిగా పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయశ్రీ, చైర్ పర్సన్ కటకం దీపికలను సన్మానించారు. సమావేశంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతిపై విచారణ

చిట్టమూరు, అక్టోబర్ 29 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని యాకసిరి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ధనంజయ్య అవినీతిపై ఎంపీడీవో మనోహర్ గౌడ్ మంగళవారం విచారించారు. ఫీల్డ్ అసిస్టెంట్ ధనంజయ్య పని కల్పించడానికి మనిషికి రెండొందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, పనికి చేయని వారి పేర్లు పెట్టి నగదు డ్రా చేసుకుంటున్నారని కూలీలు అధికారులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా వంద పైచిలుకు జాబ్ కార్డులను తొలగించారని ఎంపీడీవోకు వివరించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఎంపీడీవో తెలిపారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి రమేష్ ఉన్నారు.

విద్యార్థులు మనోధైర్యంతో మెలగాలి

దొరవారిసత్రం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మనోధైర్యంతో మెలిగితే సమస్యలను ఎదుర్కొనే మానసిక శక్తి వస్తుందని ఎస్ఐ అజయ్‌కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పోలీసు సేవల గురించి అవగాహన కల్పించారు. పోలీసుల విధులు, ఏదైనా సమస్య ఎదురైతే పోలీసులను సంప్రదించే విధానంపై అవగాహన కల్పించారు.

మంత్రి అనగానికి సన్మానం



మంత్రి సత్యప్రసాద్‌ను పండ్ల గజమాలతో సన్మానిస్తున్న టీడీపీ నేతలు

నాయుడుపేట టౌన్/పెళ్లకూరు/దొరవారిసత్రం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను టీడీపీ నాయకులు సన్మానించారు. తిరుపతి నుంచి సూళ్లూరుపేటకు వెళ్తుండగా నాయుడుపేట బైపాస్‌రోడ్డు సమీపంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్ వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పండ్లతో తయారు చేసిన గజమాలతో మంత్రిని సన్మానించారు. నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, రఫీ, నెలవల రాజేష్, మధురెడ్డి, చంద్రారెడ్డి, నాగేంద్రరెడ్డి, జనసేన నాయకులు ఉయ్యాల ప్రవీణ్ కుమార్, ముత్యాలయ్య, చెంగయ్య, వెంకటేశ్వర్లురెడ్డి, రాకేష్‌రెడ్డి, లోకేష్ నాయుడు, చైతన్య కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● పెళ్లకూరు మండలం నెలబల్లి వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో వట్టికుండల శేఖర్ నాయుడు, నేలవల్లి సిద్దులయ్య నాయుడు, మురళీ నాయుడు, కృష్ణమ నాయుడు, మస్తాన్‌రెడ్డి, మల్లిరెడ్డి, ముని రామయ్య, యుగంధర్‌గౌడ్, పరుశురాం, నరేంద్ర, చంద్రయ్య, గిరి, నాగార్జున తదితరులు మంత్రి సత్యప్రసాద్‌ను సత్కరించారు. ● దొరవారిసత్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, నాయకులు మనోహర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఉదయ్, రవీంద్ర నాయుడు, నాగేంద్రనాయుడు, ప్రసాద్ నాయుడు, విజయ్ తదితరులు మంత్రికి స్వాగతం పలికారు.

ఎన్‌బీకేఆర్‌లో ఆవిష్కార్ సదస్సు

కోట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవిష్కార్ 2కే24 జాతీయ సదస్సు మంగళవారం జరిగింది. ఐఈఈఈ విద్యార్థి ఫోరం, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సును కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలోని పలు కళాశాలల నుంచి 300మందికి పైగా విద్యార్థులు పేపర్, పోస్టర్ ప్రెజెంటేషన్లు, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, క్విజ్, సెల్ఫీ గేమ్స్, మెమరీగేమ్స్ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

నాయుడుపేట టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్ఐ శ్రీహరిబాబు ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

కోట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తిన్నెలపూడిలో మంగళవారం 'మనబడి మన భవిష్యత్' కార్యక్రమం జరిగింది. ఎంఈవో మస్తానయ్య పాఠశాలలో వసతులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేశారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలసి భోజనం చేశారు.



టపాసుల విక్రయానికి అనుమతి తప్పనిసరి

పెళ్లకూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ నాగరాజు అన్నారు. ముందుగా అనుమతులు తీసుకుని కేటాయించిన ప్రదేశాల్లోనే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు.

నీళ్లు ఇవ్వకుండా పన్నులు కట్టమంటే ఎలా?

సూళ్లూరుపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలు ఇండ్లకు కుళాయిలే లేవు.. పలు ప్రాంతాల్లో ప్రజలకు తాగు నీరందడం లేదు.. ఒక బిందె నీటిని రూ.10 పెట్టి కొనుగోలు చేసుకొంటున్నారు. మనమేమో నీటిని సరఫరా చేయలేని పరిస్థితిలో ఉన్నాం.. నీళ్లు ఇవ్వకుండానే పన్నులు ఎందుకు కట్టాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, దీనికి మీరు ఏమి సమాధానం చెపతారంటూ పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ చిన్నయ్యను నిలదీశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ మిద్దెపైన సమావేశ హాలులో చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ హాజరయ్యారు. అజెండాలో పొందపరిచిన అంశాలపై చర్చించారు. తాగునీరు ఇవ్వకుండా కుళాయి పన్నులు వసూలు చేయడం తగదంటూ పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకొంటామని కమిషనర్ అన్నారు. కాళంగి నది వద్ద ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డును అక్కడ నుంచి తరలించాలని, లేకుంటే నదికి ముప్పు తప్పదన్నారు. సాయినగర్ ఓవర్


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ చిన్నయ్య, పక్కన ఎమ్మెల్యే విజయశ్రీ, మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి

మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ల అభ్యంతరం

హెడ్ ట్యాంక్ కూల్చివేతపై ఆంధ్రజ్యోతిలో కూలనుందా.. కూల్చేస్తారా శీర్షికన కథనం ప్రచురితం కావడంతో మరోసారి అధికారుల బృందంతో కలిసి పరిశీలించిన తదుపరి నిర్ణయం తీసుకొంటామని, ప్రస్తుతానికి ఆ అంశాన్ని అజెండా నుంచి తొలగిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి తెలిపారు. సమావేశంలో కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.









